
website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com
యజ్ఞోపవీతం
బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక
విడిప్రతి : రూ. 15/-
పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-
బ్రహ్మశ్రీ పరిపూర్ణానందస్వామి
శారదా జ్ఞానపుత్ర
బ్రహ్మశ్రీ చాగంటి
కోటేశ్వరరావుగారు
బ్రహ్మశ్రీ సామవేదం
షణ్ముఖ శర్మ
బ్రహ్మశ్రీ అన్నదానం
చిదంబరశాస్త్రి
బ్రహ్మశ్రీ గరికపాటి
నరసింహారావు
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పోరేషన్ పథకాల వివరాలు.. లోపలి పేజీల్లో...
మయూర్
మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com

Cell : 9966250595, 9912417906



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

**శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర,**
**త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

శ్రీశైల మహాక్షేత్ర ప్రాగ్ద్వారమైన, త్రిపురగిరిపై వెలసిన త్రిపురాంతక స్వామి, మహామహిమాన్విత శ్రీ బాలాత్రిపురసుందరీదేవి వేంచేసియున్న ఈ క్షేత్రంలో గత 5 సంవత్సరాలుగా బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం నిర్వహిస్తున్నాము. మీ పెళ్ళిరోజు, పుట్టినరోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదీన **శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.

## :: దాతలకు అద్భుత అవకాశం ::

మన సత్రములో ప్రస్తుతం 14 రూములు కలవు. మరో 4 రూముల నిర్మాణం చేపట్టుచున్నాము. రూ. 2 లక్షల రూపాయలు చెల్లించిన దాత పేరుతో శిలాఫలకము వేసి, వారిని శాశ్వత రూము నిర్మాణ దాతగా పరిగణించబడుదురు. వారికి ప్రతి ఏడాదిలో 20 రోజులు ఉచితంగా రూమును వినియోగించుకొనే అవకాశం కలదు. దాతలు సెల్ : 9966250595 కి ఫోన్ చేసి నిర్ధారణ చేసుకోవలసిందిగా కోరుతున్నాము. ఇట్లు : మేనేజ్‌మెంట్



మన సత్రంలో గోశాల ఉన్నది. గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు
ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు.
గో పూజకు : రూ. 216/- లు. చెల్లించవలయును.

**అపర కర్మ కార్యక్రమాలు :** తద్దినం ,మాసికం కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిస్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.

SBI Online Tripuranthakam Current A/c. No. 34626606882, IFSC Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.

ఇంటర్‌నెట్ సదుపాయం ఉన్నవారు IFS Code SBI 00 12918 Branch Code 12918 ద్వారా పంపవచ్చును. మీరు నగదు పంపినట్లు మాకు abnas.tripuranthakam@gmail.com కు email ఇవ్వవచ్చును. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో పంపిన ఐడెంటిటీ కార్డును జారీ చేయబడును.

STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM, పేరుతో A/c కలదు.
PAN CARD NO AADAA3354K

మీరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9966250595, 9912417906

ఇట్లు : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను.** S.B.I.Online A/C No:
నెం:**30186257961**For NETT BANKING
I.F.S.Code: S.B.I.N0012918
**SYNDICATE BANK.**Online A/C No:
నెం:**36673070001720,**
I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్సఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.
**డి.డి.లు యజ్ఞోపవీతం,**మార్కాపురం పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి
2.హిందుత్వం
3.ఆస్తికత్వం
4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ
6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం, పత్రటనల విభాగం.




ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం





5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.

**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్


**సంపుటి : 14 (9) జులై 2016 సంచిక : 4**


నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.*-స్వామి వివేకానంద.

## విషయసూచిక


సంపాదకీయం :5
చరక,కశ్యప పథకాలను ఏడాది పొడుగునా వుంచాలి :6
బ్రాహ్మణ .నాభా సర్వే ఏమయ్యింది? :7
బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాల వివరణ :8
**ధారావాహికం:** బ్రాహ్మణులలో వున్న రుగ్మతలు- ఈర్ష్య :9
తాంబూలం ప్రాధాన్యత ఏమిటి? :10
ధర్మసందేహాలకు సమాధానాలు-బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి :11
**ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం -శ్రీ గోటేటి రామారావు :12
వార్తలు :13
ముగ్గుకున్న ప్రాధాన్యత ఏమిటి? :14
నూతనంగా ఏర్పడిన క్రెడిట్ సొసైటి గురించి . . . :15
సూర్య-చంద్ర సిద్ధాంతాలతో పురష్కరాలకు ఐదు రోజుల తేడా .. :16
వార్తలు :17
**ధారావాహికం:** రామాయణంలో వివవిధ పాత్రలు దశరథుడు -శ్రీలక్కరాజు :18
వార్తలు :19
మన రమణమూర్తి ఇకలేరు :20
అపూర్వసహోదరులు- ముళ్ళపూడి పిండేరంగ సాయినాధ్ :21
**ధారావాహికం:** పురాణమీమాంస -శ్రీ కప్పగంతుల సోమయాజులు :22,23
సీతమ్మ పూర్వీకులు :24
మళ్ళీ కన్యాశుల్కం రాగలదనే సర్వత్రా ఆందోళన :25
బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుపై కే.సి.ఇర్ కసరత్తు :26
వార్తలు :27
వధువు,వరుని వివాహానికి . . . :28
**ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం :29
మహిళాపేజి -స్త్రీ శక్తి పథకం గురించి . . :30
వ్యక్తిత్వ వికాశం-కర్తవ్యం-బాధ్యత :31
**ధారావాహికం :** చిన్నారుల పేజి-ప్రతిజ్ఞాపాలన :32
**ధారావాహికం :** ఆరోగ్య యజ్ఞం- పొన్నగంటి కూర :33
జులై నెల రాశిఫలాలు :34,35
యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం :36
హైదరాబాద్ వివాహ సమాచారం :37
బ్రాహ్మణ పరిచయ వేదికల సమాచారం :38



**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీదోర్భాల కాశీనాధ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:9949958977.(తొలగించాం)
శ్రీ సోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.(తొలగించాం)
శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.
శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.
శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది.ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండి కేట్ బ్యాంకు అకైంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.
**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కుఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.
**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.50/-అదనంగా చెల్లించాలి.
అలా చెల్లించకపోతే మాకు మీరు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.
**4.**పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.
**5.**సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

**మరోముఖ్యవిషయం:** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము

## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతు న్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ ఆన్‌లైన్ సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.** మీరు ఈ.యం.ఓకు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ ఖర్చు కూడా లేకుండా నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు.అయితే మీరు **ఏరోజు, ఎంతమొత్తం,** ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966250595/ 944045 8966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** అలాచేయలేని వారు పోస్టాఫీసు లో **0.50**పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందుకోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. ***అలా చేయక పోతే మాకు వివరాలు తెలియక మీరు కోరు కున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***


**యజ్ఞోపవీతం,**
**శివాలయంవీధి, మార్కాపురం-523316,**
**పక్రాశంజిల్లా,ఆంధప్రద్రేశ్**

### జూన్ నెలలో యజ్ఞోపవీతం చందా చేర్పించిన ఆత్మీయులు

మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు -1వార్షిక చందా.
మా హైదరాబాద్ ప్రతినిది ప్రతినిధి శ్రీ దోర్భల కాశీనాథ్‌శర్మ - 1 వార్షికచందా
మా ఆత్మీయురాలు శ్రీమతి యన్.సుశీల,తిరుపతి -ఒక వార్షిక చందా
మా ఆత్మీయులు శ్రీ పి.యస్.ఆర్.ఆంజనేయులు, కూచిపూడి,కృష్ణాజిల్లా-1 వార్షిక చందా.
త్రిపురాంతకం అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం- 2 వార్షిక చందాలు
వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!

ఏ ప్రాణిని చంపకూడదు.ఆ ప్రాణిలోని దుర్మార్గాన్ని మాత్రమే చంపాలి.అలాగే దుర్మార్గాన్ని నిర్మూలిస్తే ప్రతి మనిషి మంచివారే.-యోగివేమన.

గాయత్రి యంత్రం





# సంపాదకీయం


## స్పందించండి! మహాశయా!

మనకు జరిగే అన్యాయాలకు మన కోసం పోరాడే తత్వం అలవర్చు కోవాలి. మనకెందుకులే! ఇది మన వ్యక్తిగతంకు చెందిన సమస్య కాదుగదా! అని ఇలా అనుకోవడం వల్ల ఎవరికి వారు నిర్వీర్యమైపోతున్నాం. బ్రాహ్మణులు అంటే శాఖాబేధం వంటి జాడ్యాలను వీడి ఐక్యంగా అందరూ ఒకటై మన సమస్యలపై పోరాడాల్సివుంది. ఇది అన్ని సామాజిక వర్గాల్లో వుంది. మనదౌర్భాగ్యం ఒక బ్రాహ్మణ కులస్థుల్లోనే కొరవడింది. మనకు పరుశురాముని శౌర్యం కావాలి.

మన "యజ్ఞోపవీతం" పత్రికలో అనేకనేక సంపాదకీయాలు వ్రాస్తున్నాను. ఇది బ్రాహ్మణ చైతన్య మాస పత్రికగా వెలువడిస్తున్నాము. సంపాదకీయాలు అసలు చదువుతున్నారా? లేదా! నాకోసమే ఈ సంపాదకీయాలను వ్రాసుకుంటున్నానా? ఈ సంపాదకీయాల వల్ల బ్రాహ్మణులు స్పందించలేకపోతే అనవసరంగా ఈ పేజీ వృధా కదా! దీనిబదులు మరో ఉపయోగపడే అంశం ప్రచురించడం మంచిది కదా! అనిపిస్తుంది. చదివివదిలేసామండి అంటే మన సమస్యలు ఎలా పరిష్కరింపబడతాయి? చెప్పండి. సంపాదకీయాల్లోని సంపాదకుని అభిప్రాయాలు అన్నీ మీకు నచ్చవచ్చు. నచ్చకపోవచ్చు. వాటిపై మీరు విశ్లేషణ వ్రాసి పంపండి. ప్రచురిస్తాం. సరిఅయినదే అనిపిస్తే తెలపండి. మాకు ఉత్సాహం కలుగుతుంది. దీన్ని పాఠకులందరూ గమనించాలి.

బ్రాహ్మణ సమస్యలను మనం ఎప్పటి కప్పుడు పరిశీలనచేసి, సత్వరచర్యలు చేపట్టాలి. లేకపోతే మనం భావితరాల మనవారికి సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. మీ గ్రామంలో/పట్టణంలో మన బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించండి. వారి సమస్యకు పరిష్కారం సూచిస్తూ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌కు ఒక ప్రతి పంపుతూ **"యజ్ఞోపవీతం"**కార్యాలయానికి ఒక జిరాక్స్ కాపీ పంపండి. మేము ఆసమస్య పరిష్కారం కోసం మీ వంతుగా మేము కృషిచేస్తాం. ఈ అవకాశాన్ని బ్రాహ్మణులందరూ వినియోగించుకోవచ్చు. బ్రాహ్మణుడ్ని తోటి బ్రాహ్మణుడు/బ్రాహ్మణ సంస్థ అన్న పేరుతో మోసం చేస్తుంటాయి. వాటి గురించి మీరెలా మోసపోయింది వివరం తెలపండి మేము మీ తరుపున పోరాడుతాం. బ్రాహ్మణజాతి సుఖసంతోషాలతో వుంటే వ్యవస్థ కూడా సుఖశాంతులతో వుంటుంది. ***"సర్వేజనా సుఖినోభవంతు"*** అనే జాతి మనది. మీ స్పంధనలు ఎప్పటికప్పుడు తెలపండి!





- ఓరుగంటి మల్లిక్,
సంపాదకుడు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com

# బ్రాహ్మణ కార్పోరేషన్ చరక,కశ్యప పథకాలకు గడువు తేదీ ఏమిటి?

బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఇటీవల ప్రవేశపెట్టిన చరక,కశ్యప పథకాలకు గడువు జూన్ 30వతేదీ అని ప్రకటించం చాలామందికి అసౌకర్యం కలిగించింది. ఈ రెండు పథకాలు నిరంతరం కొనసాగించాల్సిన పథకాలు. 50 లేదా 60సంవత్సరాలు ఎపుడు నిండితే అపుడు ఈ పథకాలు వర్తింపబడేలా నిరంతరం ఉండాల్సిన పథకాలు. విద్యాసంవత్సర పథకాలుగా వీటిని పరిగణించడం సరికాదు. జూన్30తో ముగిసిన ఈ పథకాలు రెండూ కంటిన్యూగా వినియోగపడేలా చేడాలి. అపుడే పేద బ్రాహ్మణులకోసం ఏర్పాటు చేసిన ఈ పథకాలు సమర్ధవంతమైపోతాయి. లేకపోతే మొక్కుబడుల పథకాలుగా వుండిపోతాయి. ఇది కార్పోరేషన్ బాధ్యులు గుర్తించి ఈ రెండు పథకాలు కంటిన్యూగా వినియోగపడేలా చూడాలని **"యజ్ఞోపవీతం"** విజ్ఞప్తిచేస్తుంది.

# బ్రాహ్మణ క్రెడిట్ సొసైటి సభ్యత్వం, షేర్ క్యాపిటల్‌ను చెల్లింపుచేయండి!

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్‌వారు ఏర్పరిచిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటి సభ్యత్వం +షేర్ క్యాపిటల్ ఫీజును చెల్లించాల్సిన విషయంలో ప్రారంభం నుంచి కొంత గందరగోళం వుంది. సొసైటీ ఏర్పాటుకు బహుశ హడావిడిగా డైరెక్టర్లను నియమించుకున్నారు. 13జిల్లాలకు ఒక్కొక్కరి చొప్పున అనుకుంటాం. అలాగాక కొన్ని జిల్లాల్లో ముగ్గురు,నలుగురు కూడా వున్నారు. సొసైటీ డైరక్టర్లు కొందరు వారికి సమీప బంధువులను,స్నేహితులను మాత్రమే ఇచ్చారన్న కామెంట్ వుంది. షేర్‌క్యాపిటల్,సభ్యత్వం వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌ద్వారా చెల్లించవచ్చని తెలిపారు.తమ తరుపున ఈ క్రెడిట్ సొసైటీకి ఎవరూ డబ్బు వసూలు చేయడం లేదని,తమ వెబ్ సైట్‌ద్వారా అప్లికేషన్ ఫారం ప్రింట్ తీసుకుని ఆఫారం పూర్తిచేసి సంబంధిత కుల ధృవీకరణ,ఆధార్‌కార్డు,పాన్ కార్డు,ఓటరు కార్డు జిరాక్స్ ప్రతిని జతపర్చి వెబ్‌సైట్ ద్వారా లేదా ఫిజికల్‌గా ఫారంతో వీటికి విజయవాడలోని క్రెడిట్ సొసైటీ కార్యాలయానికి, రూ.600/- విజయవాడ ఆంధ్రాబ్యాంకు విజయవాడ,కృష్ణలంక బ్రాంచ్ అకౌంట్ నెం.032210100196119 లో జమచేయాలని కోరారు.ఆచెలానా కాపీని సంబంధిత జిరాక్సు కాపీలతో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి,ఫస్ట్ ఫ్లోర్,40-1-34,యం.జి.రోడ్,వెంకటేశ్వరపురం,విజయవాడ -520010 అను చిరునామాకు రిజిష్టర్ పోస్టులో పంపాలని కోరారు.

**బ్రాహ్మణుల సంక్షేమానికి కోఆపరేటివ్ సొసైటి – సి.ఇ.ఓ.అభిజిత్ జయంతి వెల్లడి**



మాట్లాడుతున్న అభిజిత్ జయంతి

విశాఖపట్టణం:ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాల్లో పేద బ్రాహ్మణుల ఆర్ధికాభివృద్ధికోసం రాష్ట్రప్రభుత్వం ఏ.పి.బ్రాహ్మిణ్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఈనే సంస్థను ఏర్పాటు చేసినట్లు సొసైటీ సి.ఇ.ఓ. అభిజిత్ జయంతి వెల్లడించారు. డాబాగార్డన్స్ వి.జె.యఫ్.ప్రెస్‌క్లబ్‌లో జూన్15వతేదీన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఈ సంస్థలో పేద బ్రాహ్మణులకు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చున్నారు. స్త్రీ శక్తి సంఘాల ద్వారా ఆర్థిక సహాయం పొందగలరన్నారు. ఈ సొసైటీ అధ్యక్షులు పేరిశాస్త్రి మాట్లాడుతూ ఇందులో సభ్యత్వం పొందాలకునకునే వారు 18సం॥లు నిండి వుండాలని, రూ.600/- చెల్లించాలన్నారు.ఆన్‌లైన్ ద్వారా లేదా జిల్లాలో మేనేజింగ్ కమిటీ సభ్యుల ద్వారా మాత్రమే చెల్లించి సొసైటీ ముద్రించిన రసీదు పొందవచ్చని అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ ప్రతినిధులు వెల్లంకి భానుమూర్తి,వసంతవాడ పురుషోత్తమరాజు తదితరులు పాల్గొన్నారు.

**జులై 20నుండి 27వరకు కాంచీపురంలో త్రిశత చండీ,శ్రీరుద్ర పూర్వక సంపూర్ణశ్రీమద్రాయణ యాగము**

సికింద్రాబాద్‌కు చెందిన శ్రీయజ్ఞేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలోతమిళనాడులోని కాంచీపురంలోగల కామాక్షి అమ్మవారి దేవాలయ ఉత్తరమాడ వీధిలోని శ్రీకామాక్షి కళ్యాణమండపంలో జులై నెల 20వతేదీ నుండి 27వతేదీ వరకు జరుగునని,ఆశక్తిగలవారు ఈ కార్యక్రమాల్లో పాల్గొనవచ్చునని నిర్వాహకుల్లో ఒకరైన నుదురుపాటి సూర్య విశ్వనాధశర్మ తెలిపారు. **వివరాలకొరకు:** 9866294083,8885555615ను సంప్రదించవచ్చు.

**ఎదుటివారిని చూసి ప్రేమపూర్వకంగా నవకవగలిగితే అదే వారికి నువ్విచ్చే అందమైన బహుమతి.-మథర్‌థెరిసా**

# బ్రాహ్మణ జనాభా సర్వే ఏమైంది మహాశయా ?

బహుశా ఆరు నెలలక్రితం ఆధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రంలోని 13జిల్లాల్లోని బ్రాహ్మణ కుటుంబాల సర్వేను చేపట్టనున్నట్లు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చెంగవల్లి వెంకట్ వెల్లడించారు. అయితే 13జిల్లాల్లో ఎక్కడాకూడా ఈ సర్వే జరిగినట్లు దాఖలాలు లేవు. ఎందువల్ల సర్వేను ప్రారంభించలేదో తెలియదు.

కానీ,బ్రాహ్మణ కుటుంబాల సర్వేను జిల్లాలో ఇటీవల కార్పొరేషన్ నియమించిన కోఆర్డినేటర్ల ద్వారా తప్పక సర్వే జరపాలి. సర్వే జరపకపోయిన కారణాన స్వాతంత్ర్య సిద్ధించి 69సంవత్సరాలైన బ్రాహ్మణుల స్థితిగతుల్లో ఊహించని మార్పులు వచ్చాయి.అగ్రహారాలు లేవు,పంటపొలాలు లేవు.అతి మంచితనం,ప్రతివాడినీ ప్రేమించే తత్వం వల్ల ఆస్థులు హారతి కర్పూరం అయ్యింది. ఒకప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేథస్సుకే పట్టం కట్టడం వల్ల ప్రభుత్వం ఉద్యోగాలు అందుకున్నారు. రాను రాను రిజర్వేషన్ల వల్ల,చదువుకోవడం కంటే చదువు కొనుగోలు చేసే స్థితి దాపురించడం వల్ల విద్యా గరపడానికి అవకాశం లేక ఉధ్యోగాలను పొందలేని దుర్భర స్థితి ఏర్పడింది.

అగ్రకులంలో వున్న అగ్రజులైన బ్రాహ్మణులు దారిద్ర్యరేఖకు దిగువకు చేరిపోయారు. కారణం ప్రభుత్వ విధానాలే.

బ్రాహ్మణుల కోసం కార్పొరేషన్ను ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటు చేయడంతో బ్రాహ్మణుల్లో ఆశలు మొలకెత్తాయి. తమను ఆదుకునే సంస్థ ఒకటి ఏర్పడిందని బ్రాహ్మణులు సంతోషపడ్డారు.

అయితే,కార్పొరేషన్ ఏర్పాటు జరిగి ఏడాదైనా,మూడు బడ్జెట్లు అందుకున్నా బ్రాహ్మణ జనాభా సర్వే చేయించలేకపోవడం శోచనీయం.

ప్రధానంగా బ్రాహ్మణుని ఎదుగులకు జనాభా సర్వే అవసరం. ఇది లేకే మనం మనం అన్ని రంగాల్లో వెనుక బడిపోయాం.కరెక్టయిన జనాభా తెలియిక రాజకీయ పార్టీలు,ప్రభుత్వాలు బ్రాహ్మణులను నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఆ డేటాలేక బ్రాహ్మణ సంఘ నేతలు ఏ విషయంలోనూ డిమాండ్ చేయలేక పోతున్నారు. గ్రామస్థాయిలో సర్పంచ్ నుండి యం.పి వరకు మన స్థానం ఏటికేడు అవకాశాలు లేక దిగజారిపోయింది.

కార్పొరేషన్వారు సర్వేలో పూర్తి స్థాయి సమాచారం అందుకునేలా తగు ఫార్మేట్ను రూపొందించాలి. బ్రాహ్మణ కుటుంబ సభ్యుల స్థితి గతులను ప్రతిబింబించేలా వుండాలి.దీనిద్వారానే ఆ కుటుంబంలోని వ్యక్తికి తమ కార్పోరేషన్ ద్వారా సహాయం అందించేందుకు అర్హత వుండా లేదన్నది తేల్చేదిలా వుండాలి.

రాష్ట్రంలోని రాష్ట్రస్థాయిలోని ఏ బ్రాహ్మణ సంఘం వద్ద ఎలాంటి డేటా లేదు. వారి వద్ద మండల స్థాయి బ్రాహ్మణ సంఘాల జాబితాలే లేవు. వారికి పదవులు కావాలి కాబట్టి వచ్చినవారితో నేను అధ్యక్షుడ్ని, నువ్వు కార్యదర్శివి అన్న రీతిలో లెటర్ప్యాడ్లకు,విజిటింగ్ కార్డులకు వినియోగపడతున్నాయి తప్ప మరి దేనికీ ఉపయోగంలేదు.

కార్పొరేషన్వారు ఒక తాత్సారం చేయకుండా బ్రాహ్మణ కుటుంబాల సర్వేను సత్వరమే చేపడితే కార్పొరేషన్ కు,అలాగే ప్రతి బ్రాహ్మణునికి న్యాయం జరుగుతుంది. ఈ దిశలో మార్గదర్శనం చేసేందుకు కొత్తగా ఎన్నికైన జిల్లా కో ఆర్డినేటర్లు తమ వంతు కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకుగర్వపడు,**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు.**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు .ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి.**

# బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ వారి పధకాలు!



**గాయత్రి ఫర్ అకడమిక్ ఎక్సలెన్స్:** టాపర్ ఆఫ్ ది స్కూల్/కాలేజి/ఇనిస్ట్యూషన్/యూనివర్శిటి.

పదవ తరగతి, ఇంటర్మీడియట్/ గ్రాడ్యుయేషన్/ప్రొఫషనల్/ పోస్ట్ గ్రాడ్యుయేషన్ వారు అర్హులు

**గడువు:** 16-5-2016 నుండి 30-9-2016 వరకు

**భారతి ఫర్ ఎడ్యుకేషన్:** స్కాలర్‌షిప్

విద్యార్థుల చదువు కొరకు 1నుండి 10వతరగతి వరకు,ఇంటర్,పి.జి/యం.యస్ వరకు

**గడువు:** 16-6-2016 నుండి 30-9-2016 వరకు.

**వశిష్ట పధకం:** కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు శిక్షణ

విద్యార్థులు కాంపిటీటివ్ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ పరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు-

**గడువు:** 16-5-2016 నుండి

**ద్రోణాచార్య** : స్కిల్ డవలప్‌మెంట్ (నిరుద్యోగ యువకులకు శిక్షణ)

**గడువు:** 11-6-2016 నుండి

**గరుడ పధకం:** చనిపోయిన వారికి ఖర్చుల నిమిత్తం.

**గడువు:** 16-5-2016 నుండి

**భార్గవ పధకం:** మ్యాచింగ్ గ్రాంటు ఫర్ సామాజిక భవనాలు.

కంటిన్యూగా వుంటుంది.వ్యయంలో 50శాతం ఖర్చు కార్పొరేషన్ భరిస్తుంది.స్వంత స్థలం వుండాలి.

**చాణిక్య పధకం:** నిరుద్యోగ యువకుల ఉపాధి కోసం ఋణ సదుపాయం.

**గడువు:** 18-6-2016 నుండి కంటిన్యూగా. . .

**చరక:** 50సం॥ల వయసు వారికి వైద్యసౌకర్యం కొరకు ఇన్సూరెన్సు పధకం

**గడువు:** 30-6-2016తో **ముగిసింది.**

***కశ్యప పధకం:*** ఆహారం,ఆశ్రయం కోసం నెలకు రూ.1000/.ల పెన్షన్

అనాధ పిల్లలకు,వికలాంగుల పిల్లలకు (14సం॥లోపు),వితంతువులకు,వృద్ధులకు,వృద్ధాశ్రమాల్లో ఉండే వారికి

**గడువు:** 30-6-2016తో **ముగిసింది.**




# బ్రాహ్మణులలో వున్న రుగ్మతలు

## 2.ఈర్ష్య

మనలోవున్న రుగ్మతల్లో రెండవది. ఈర్ష్య. ఈ ఈర్ష్య ఎదురువాడు బాగుపడుతుంటే చూడలేకపోవడం. అంతేకాదు అతను ఎదగడానికి ఎంత కష్టపడ్డాడో ఆ సీక్రెట్ కనుక్కోవడం, దాన్ని ఆచరించడం చేయాలి. అది మనవారు ఎప్పుడూ చేయరు. ఎదుటివానికి కీర్తిప్రతిష్ఠలు వచ్చినా,అతను చాలా మంచివాడని ఎవరైనా పొగిడినా వీరు అసూయపడతారు. ఎదుటి వారికి ఏదైనా హొదా లభించినా తట్టుకోలని స్వభావం కలవారు ఎక్కువ మందే ఉన్నారు.

ఈర్ష్య వల్ల మనవారు చాలా అవకాశాలను కోల్పో తున్నారు. మనవాడికి ఈ ఖ్యాతి దక్కిందని వారికి అభినందనలు చెప్పలేని పరిస్థితి. ఇది నేను వ్యక్తిగతంగా కూడా చవిచూచాను. ఎన్నో సార్లు వివిధహొదాలు,పురస్కారాలు,సన్మానాలు పొందినా ప్రక్కింటి వాడుగానీ,నీవు ఎంతో ఆత్మీయుడుగా భావించే వారు కూడా అభినందించని పరిస్థితి ఎదురయ్యింది. ఇలా చాలా మందికి ఎదురయ్యే పరిస్థితి. వాడు ఎదుగుతున్నాడంటే వీడు ఏడుస్తుంటాడు. ఈ ఈర్ష్య ఎంతవరకైనా పోతుంది. అతను ఎదురయినా సక్రమంగా ఆత్మీయంగా మట్లాడలేడు. ముభావంగా వుండడం జరుగుతుంది.

తమసొమ్మేదో ఇతడు లాక్కున్నాడన్న శత్రుత్వంలో వుంటారు. ఈర్ష్య తట్టుకోలేకుండా పోతే ద్వేషానికి దారి తీస్తుంది. ఇది ఎంతటి పనైనా చేయడానికి వెనకాడదు. ఈ మనస్తత్వం వల్ల వీరు ఎపుడూ ఆందోళన చెందుతూనే వుంటారు. అశాంతికి గురవుతూ ఉంటారు.

ఎదిగిన వ్యక్తిని ఎలా దెబ్బతీయాలా? అంటూ ఎత్తులకు పై ఎత్తులు వేస్తూనే వుంటారు. ఆ ఎదిగిన వ్యక్తికి సరిపడని వారితో స్నేహంతో మెలిగి తన కార్యాన్ని సలువుగా చేసుకునే ప్రయత్నం చేస్తూనే వుంటారు. ఇది ఎక్కువగా బ్రాహ్మణుల్లోనే వుంది.

**నీవు ఎదిగే కొలది బాధ్యతలు పెరుగుతాయి అంటారు సహజంగా- కానీ నీవు ఎదిగేకొలది శత్రువులు పెరుగుతారు అన్నది ఇప్పటి మాట.** అయితే ఇది కేవలం బ్రాహ్మణులకేనా? అనవచ్చు. కానీ ఎక్కువ శాతం మనవారికే ఉంటుంది. అన్యకులస్థుడికి హొదా, ఉన్నతస్థాయి లభిస్తే మొదటగా అభినందించేది మన బ్రాహ్మణులే. కాలం మారుతుంది మనం కొన్ని రుగ్మతల కారణంగా వెనుకబడి పోతున్నాం. దీన్ని మనం సీరియస్‌గా తీసుకోవాలి.

మన మనసత్వాలకు - అన్యుల మనస్తత్వాలను మనం ఒకసారి పరిశీలించాలి. వారిలో వున్నది,మనలో లేనిది ఏమిటి అన్నది మన గుర్తించి ఆ మార్గాన్ని అనుసరించాల్సివుంది. నిర్లక్ష్యం చేస్తే మన గోయి మనం త్రవ్వుకున్నట్లే .మనకు ఎదుటి పడి చెప్పే మిత్రుడు,బంధువు,పెద్దలూ ఎవరూ లేరు. ఎందుకంటే మనకు మనకంటే తెలిసిన వారు ఇంకెవరూ వుండరని మన అభిప్రాయం.

బేషజం ద్వారా,ఇక ఈర్ష్య ద్వారా మరి కొన్ని ఇలాంటి రుగ్మతలతో మనం మన కెరియర్ అభివృద్ధిని మనం పోగొట్టుకుంటున్నాం.

కష్టేఫలి అన్నది మనం గుర్తిస్తే మనకు ఈర్ష్యా,ద్వేషాలు అనేవి అసలు వుండనే వుండవు. ఇది గమనించాల్సివుంది.

### జ్యోతిర్మార్గదర్శిని ద్వారా మీ సమస్యలను పరిష్కరించుకోండి!

*ఈ కూపన్‌లో కోరిన వివరాలు పూర్తిచేసి మా కార్యాలయానికి పంపించండి. డా॥అమరా సురేష్‌కుమార్ ద్వారా మీకు సమాధానాలు పత్రికలో ఇవ్వడమేగాక. మీకు పరిష్కారం మార్గం చెప్పబడతుంది. కావున పాఠకులు వినియోగించుకోగలరు-సంపాదకులు*

### జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.........................................................................

పుట్టిన తేది....................................

పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి

పుట్టిన స్థలం....................... (దగ్గరిపట్టణంపేరు)............

వృత్తి.............................

ఫోన్/సెల్ నెం.............................................

మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)...........................

...............................................................................

...............................................................................

గమనిక:
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము

# తాంబూలం ప్రాముఖ్యత ఏమిటి?

హిందూసంస్కృతిలో ఏపండుగ తీసుకున్నా ప్రకృతి ప్రాధాన్యత ఎక్కువగా వుంటుంది. ఉగాది,సంక్రాంతి,వినాయక చవితి ఇలా ప్రతి పండుగలో ప్రకృతిని ఆరాధించడం మనము చూస్తూవుంటాము. ఇలాంటి సంస్కృతి మరి ఏ ఇతర మతంలోనూ కనబడదు. ఇదే విధంగా హిందూ సంస్కృతిలో తాంబూలానికి (తమలపాకుకు) ఎంతో ప్రాధాన్యత వుంది. ఆయుర్వేద శాస్త్ర ప్రకారం తమలపాకు ఆరోగ్యానికి చాలా మంచిది. దేవుళ్ళకు తమలపాకులు తప్పకుండా అర్పిస్తాము. ఆంజనేయస్వామికి తమలపాకులు అంటే ఎంతో ప్రీతి. వివిధ శుభకార్యాలు,నోములు,వ్రతాలు జరిగినపుడు తాంబూలం ఇవ్వడం తప్పని సరి. తమలపాకులను ఇలా ఇవ్వడం వలన శుభం చేకూరుతుంది. ఆధ్యాత్మిక విషయాలను పక్కనబెడితే తమలపాకు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎముకలకు మేలు చేసే ఏ,సి విటమిన్‌లు,కాల్షియన్,ఫోలిక్‌యాసిడ్ తమలపాకులో పుష్కలంగా వున్నాయి. ముఖ్యంగా రోగనిరోధక శక్తి అద్భుతంగా వుంది. తమలపాకులో వుండే పీచు పదార్థం ఎక్కువగా వుంటుంది. జీర్ణవ్యవస్థకు తమలపాకు చాలా మేలు చేస్తుంది.

షడ్రసోపేతమైన భోజనం చేసినప్పటికీ చివరలో తమలపాకు వేయకపోతే,భోజనానికి పరిపూర్ణత వుండదు. పచ్చ కర్పూరం,లవంగాలు,యాలకులు,సోంపు కలిపిన తాంబూలం వలన వక్కా,సున్నం కలిపిన తాంబూలం కన్నా ఉపశమనం కలుగుతుందట.


*శ్లో॥ పూగీఫలస కర్పూరై ర్నాగవల్లీ దలైర్యుతమ్*
*ముక్తా చూర్ణ సమయుక్తం తాంబూలం ప్రతిగుహ్యతామ్*

తాంబూలంలో నాగవల్లి (తమలపాకు తీగను నాగవల్లీ అని కూడా పిలుస్తారు. ఆకు చూడడానికి పాము పడగలాగా వుండడం వల్ల ఆపేరు వచ్చిందట.). కర్పూరం,వక్కలు,సున్నం ముఖ్యమైనవి. యాలకులు,జాపత్రి,కస్తూరి,పచ్చకర్పూరం,లవంగాలు, జాజి కాయ, కుంకుమపువ్వు,పొదినా,కొబ్బరి తురుము,సోంపు మొదలైనవి కూడా రుచి కోసం ఎవరి శక్తిమేరకు వారు చేర్చుతుంటారు. పూర్వకాలంలో ధనవంతులు వెండి,బంగారు రేకులను కూడా తాంబూలానికి చేర్చేవారట. సమయానుబట్టి ఒక్కొక్కరు ఒక్కోరకమైన తాంబూలం వేసుకుంటారు. ఉదయం నుండి రాత్రి వరకు సమయాన్నిబట్టి కొన్నిరకాలైన సుగంధద్రవ్యాలు కలిపి తాంబూలం వేసుకుంటారు.కానీ మౌలికంగా తాంటూలంలో వుండేవి తమలపాకులు,వక్కా,సున్నం మాత్రమే.

స్వర్గం నుండి వచ్చిన తీగ. కావున పేరు నాకవల్లిగా వుండేవట. కాలక్రమేణా నాకవల్లి కాస్త నాగవల్లిగా ప్రాచుర్యంలోకి వచ్చిందట. తమలపాకుకి ఎంత శక్తి వుండంటే పాము విషాన్ని హరించగలదట. ఇంకా అనేక రకాలైన విషాలని హరించగల ఔషధ గుణాలు తమలపాకుకి ఉన్నాయట. చిన్న పిల్లలకి జలుబు చేసినపుడు తమలపాకు రసం ఒకటి,రొండు చుక్కలు పాలతో రంగరించి ఇస్తే జలుబు,దగ్గు దూరమౌతాయి. తమలపాకుతో సున్నం కలిపి వేసుకుంటే శరీరంలో కాల్షియం సమపాళ్ళలో వుండేలా చూస్తుంది. మరియు ఎముకలు అరిగిపోకుండా చూస్తుంది. బాలింతలు తాంబూలం వేసుకుంటే ఎంతో మంచిది. వక్కా,తమలపాకు మరియు సున్నం రెండింటినీ అనుసంధానం చేసి శరీరంలో వేడి పెరగకుండా సమతుల్యం చేస్తుంది. పేరంటానికి వచ్చిన ముత్తైదువులకు తాంబూలం ఇవ్వడం గౌరవ చిహ్నంగా హిందూమహిళలు భావిస్తారు. తాంబూలం ఇచ్చి గౌరవించడం భారతీయ సంస్కృతి,సాంప్రదాయం. కొన్ని వివాహ ఆహ్వాన పత్రికలో కూడా మదర్పిత చందన తాంబూలములు స్వీకరించి -అని వ్రాస్తారు. పూర్వం ఏ పెద్ద పనికైనా,ఒప్పందానికైనా,రెండు రాజ్యాలమధ్య సంధికుదిరినా,పెళ్ళిసంబంధానికైనా తాంబూలాలు మార్చుకొనేవారు. ఇలా తాంబూలమనేది ఎప్పటినుంచో మన హిందూ జీవన విధానమైన మమేకమైన సాంప్రదాయం.

**బ్రాహ్మణుడు సమాజానికి ఆదర్శవంతంగా వుండాలి.**
**అపుడే సమాజం మనల్ని గౌరవిస్తుంది.**
**- యజ్ఞోపవీతం**

**చందాదరులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**



# ధర్మసందేహాలకు సమాధానాలు

బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి, సెల్: 9848666973.

వెంకట నాగేంద్ర ప్రసాద్,హైదరాబాద్.

*ప్రశ్న: సంధ్యావందన సమయానికి రోజూ ఇంట్లో ఉండుట సాధ్యంకాదు. కాబట్టి ,వేరేమార్గము ఉన్నదా? ఎలా ఆచరించాలి? మానసికంగాచేయవచ్చునా?*

**జవాబు:** ఉత్తమ తరుణోపాయం అది తెల్లవారుఝామున చేయుటయే ఉత్తమ పద్ధతి. తెల్లవారుఝామున గం॥3.30ని॥ల తర్వాత మీరు స్నానం చేయగానే,సంధ్యావందనం చేసేయండి. సూర్యోదయం తరువాత చేయవలసి వస్తే మధ్యాహ్న భోజన సమయంలో ప్రాయశ్చిత్తపూర్వక అర్ఘ్యంతో చేయండి. మనసుంటే మార్గం వుంటుంది.పూర్తిగా ఇబ్బంది వస్తే స్నానం కాగానే మూడుసార్లు అర్ఘ్యంఇచ్చి,10సార్లు గాయత్రీమంత్రం చేసి ముగించండి. ప్రయాణాలు,అసౌచాలు వంటివవి ఏర్పడినప్పుడు మానసికంగా చేసుకోవచ్చు.కానీ అదే ముఖ్య విధి కాకూడదు.

*ప్రశ్న: ఉల్లిపాయలు శాఖా ఆహారము కదా!,బ్రాహ్మణులు ఎందు నిషేధించారు?*

**జవాబు:** తత్వం వల్ల జ్ఞానం వస్తుంది. తత్వంచే సంజాయతే జ్ఞానం అందువల్ల సాత్విక ఆహారం తీసుకోవడం శ్రేయస్కరం. ఉల్లిపాయ వంటివి తామస ద్రవ్యాలు కాబట్టి అట్టివి నిషేదింపబడ్డాయి. కొబ్బరిచెట్టు పవిత్ర వృక్షం. దాని నీళ్ళు అభిషేకానికి శ్రేష్ఠం. కానీ దాని నుండి వచ్చే కల్లు నిషిద్ధ ద్రవ్యం. కారణం ఏమంటే కొబ్బరినీళ్ళు సాత్విక ద్రవ్యం. కొబ్బరి కల్లు తామస ద్రవ్యం.కొబ్బరికాయ నీరుతోనే సారా తయారు చేసే ప్రక్రియ వుంది. అలాగే బెల్లం పానకం దేవునికి నివేదిస్తాం.దాన్ని పులియబెట్టి సారా చేస్తే,సారా నిషిద్ధ ద్రవ్యమవుతుంది. శాఖాహారంగా అయినా తామస ద్రవ్యం కానివి నిషిద్ధద్రవ్యమవుతుంది.

***3.** అనివార్యకారణాల వల్ల ఆబ్ధికం పెట్టలేకపోతే... ప్రత్యమ్నాయంగా మరేదైనా పెట్టవచ్చునా?*

**జవాబు:** అనివార్య కారణాలలో మైలా,పురుడు వంటి వాటికైతే స్నానం రోజు ఆబ్ధికం పెట్టాలి. మరిచిపోవడమో,ప్రయాణంలోనో,మరో కారణంలోనో పెట్టలేకపోతే...అమావవాస్యనాడు పెట్టాలి.

***4.** గృహంలోనూ,దేవాలయంలోనూ దీపారాధన అర్హత స్త్రీలకే ఉన్నదా?పురుషులు కూడా చేయవచ్చునా?*

**జవాబు:** ఇంటికి దీపం ఇల్లాలే.దీపారాధన స్త్రీలు చేయడమే విధి. ఆభావంలో పురుషులు చేయడం తప్పుకాదు. ఆలయాలలో అర్చకులు పురుషులు చేస్తారు కదా! గృహిణి అశుచిగా వుండగానే పూజచేయవలసి వస్తే,పురుషులే దీపారాధన చేసి ఆరంభింపవచ్చు.

రాయపెద్ది అప్పాశేషశాస్త్రి,ఆదోని.

***5.** బ్రాహ్మలకు మాంసాహార విషయం-*

**జవాబు:** మాంసాహారం ధర్మవిరుద్ధంకాదు. వర్ణాశ్రమాలయందు ఎవరికి ఏవిధి నియమింపబడ్డాయో,అవి వారు తీసుకోవాలి. బ్రాహ్మణులకు మాంసాహారం నిషిద్ధం. అన్ని యుగాలలో,జపహోమధూపములో, తద్దినాలలో స్వీకరించడం జరిగేది. **"పంచపంచన భక్ష్యాహ"**-అని ఐదు గోళ్ళు గల ఐదు జంతువులు తినదగినవిగా చెప్పబడ్డాయి. అవి యుధర్మాలను బట్టి కూడా చూడాలి.

*'"కృతేతు మానవీ ప్రోక్త- త్రేతాయాం గౌతమ స్మృత:*
*ద్వాపరే శంఖ లిఖితౌ-కలౌపారాశర స్మృతి:"* అని కృత యుగంలో మనుస్మృతి,త్రేతాయగంలో గౌతమస్మృతి,ద్వాపరాన శంఖ లిఖితుల స్మృతి,కలిలో పరాశర స్మృతి ప్రమాణాలు.పరాశరులవారు అశ్వాలంభం, గజాలంభం,సన్యాసం ఫలపైతృకం దేవరాచ్ఛ సుతోత్పత్తి:-కకౌపంచ విసర్జయేత్ అన్నారు. అంటే కలియుగంలో 1.అశ్వమేథం,2.గజమేథం,3.సన్యాస స్వీకారం,4.తద్దినాలలో మాంసం పెట్టడం,5.మరుదులచే పిల్లలను కనడం (వ్యాసుని ద్వారా దృతరాష్ట్ర,పాండురాజులను కన్నట్లు), ఈ ఐదు నిషేధింపబడ్డాయి. దేశకాలమానములను బట్టి పెద్దలు ఆచారంగా తెచ్చినదే ప్రమాణం.నేడు బ్రాహ్మణులకు మాంసాహారం నిషిద్దమే.ఇలా గందరగోళం ఏర్పడుతుందనే -

*శ్రుతిశ్ఛ భిన్నా స్మృతయశ్చ భిన్నా*
*మహాజనో యేన గత స్సపన్థా:-* అని వంశ పెద్దలు ఆచరించినవే మనకు స్వీకారం.



క్రిష్టియానిటీకి చెందిన వీరు హిందూ మతం స్వీకరించి, వేదమంత్రాలను నేర్చుకుని,కాలిఫోర్నియాలోని కాళీమాత దేవాలయంలో పురోహితులుగా పనిచేస్తున్నారు.

ఒకవ్యక్తికి ఎంత సామర్థ్యమున్నా,ఆత్మగౌరవం లేనిదే అదంతా దండగే.







వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం


# ఆధ్యాత్మ రామాయణం





-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

గతసంచిక తరువాయి. . .



## కబంధుని వధ

**త**దనంతరం శ్రీరాముడు మరల దు:ఖితుడై సీతను అన్వేషిస్తూ లక్ష్మణునితో కూడి వేరొక వనమున కేగెను. అక్కడొక విచిత్రాకారము గల రాక్షసుణ్ణి గాంచెను. అతని పక్షమున పెద్ద నోరున్నది. కన్నులు లేవు. ఆ రాక్షసుని భుజములు ఒక్కొక్క యోజనము విస్తరించి ఉండెను. అతడు సమస్త జీవరాశులనూ హింసించురాక్షసరాజు కబంధడు.అతని బాహువులు మధ్యగా నడచుచూ,వానిచే చుట్టబడి రామలక్ష్మణునిగా రాక్షసుని చూచిరి. అంతట రాముడు నవ్వుచు చూడు లక్ష్మణా! శిరస్సు పాదములు లేని ఈ రాక్షసుణ్ణి వీక్షింపుము. వీపు పక్షమున నోరున్నది. చేతులకు చేరి అందులో దానినే తింటూ వీడు జీవించును. మనమిద్దరమూ వీడి బాహువుల బంధములో చుట్టబడుటచే చేరితిమి. బయటపడు మార్గము కనబడుటలేదు. ఏమి చేయవలెను. లేకున్న వీడు మనల్ని భక్షించగలడు. అనగా ...

అన్నా ! ఇందు ఆలోచించవలసినదేమున్నది. ఇరువురమూ జాగ్రత్తగా ఒక్కొక్క భుజము ఖండించి వేసెదము అని లక్ష్మణుడ నగానే- 'అట్లేయని రాముడు కబంధుని కుడి భుజము,లక్ష్మణుడు ఎడమ భుజమూ ఖండించి వేసెను.

తన చేతులను అవ్విధముగా,విరోచితముగా ఖండించిన ఆ సోదరుల్ని జూచి కబంధుడు అత్యంతాశ్చర్వితుడవుతూ- 'మీరలెవ్వరు, దేవతా మూర్తులా?దేవలోకము నుండీ దిగివచ్చిన దేవతలు కాదు కదా' అని ప్రశ్నించగానే- 'శ్రీమంతుడూ,సత్యశీలుడగు అయోధ్యాపతి జ్యేష్ట కుమారుడైన రాముడను,ఇతడు శీమంతుడగు నా తమ్ముడు లక్ష్మణుడు. నాభార్య సీతను మేము వేటకై బయటకు వెళ్లినపుడు ఎవడో రాక్షసుడు అపహరించుకుని పోయాడు.వాణ్ణి ఈ అడవుల్లో వెతుకుచుండగా నీ బాహువుల్లో చిక్కితిమి. మా ప్రాణరక్షణకై నీ భుజములను ఖండించితిమిఖింతకూ నీ వెవరవు నీకీ వికార రూప మేమి? యని ప్రశ్నించగా-

ప్రభూ! నీవే రాముడవై నావంకకు రావడంతో నేను ధన్యుడనైతిని. నేను పూర్వము రూప యవన శోభితుడనగు గంధర్వుడను. బ్రహ్మచే అవ్యధ్యత్వమును వరముగా పొంది,పరనారీమనోహరుడనై సర్వ లోకములూ చరించుచు,అష్టావక్ర మహర్షిని అపహసించితిని.ఆయన ఆగ్రహించి దుర్మతీ,నీవు రాక్షసుడవు కమ్ము' అని శపించెను. నేను దు:ఖితుణ్ణవుతూ ఆయన్ను నమస్కరించి స్తుతించగా-ఆయన నన్ను కరుణించి త్రేతాయుగమున శ్రీహరి దశరధునిగా అవతరించి, స్వయముగా నీకడకు వచ్చును.యోజనము పొడవులు గల నీ చేతులను నరుకును. నీకపుడు శాపవిముక్తి కలిగి,తొల్లింటి రూపము కలుగునని శాపోశయనము ను అనుగ్రహించిరి.

రామా! ఒకనాడు నేను దేవరాజగు ఇంద్రుని వైపు పరుగిడితిని.ఆయన ఆగ్రహంతో వజ్రాయుధముతో నాశిరమును మోదిరి.ఆ వజ్రాయుధపు దెబ్బకు నా శిరము.పాదములు పొట్టలోనికిచొచ్చుకుని పోయెను. బ్రహ్మావర ప్రభావమున నేను మరణించలేదు.నోరులేని నన్నుజూచి దేవతలు దయార్ద్ర హృదయులై-నోరు లేకుండా ఎటుల బ్రతుకగలనని కరుణించి,ఉదరమున నోరు ఉండుగాక'యని ఆశీర్వదించగా-అప్పట్నుంచి ఈ బాహువులతో జీవులను బట్టి భక్షించుచుంటిని.రామా నన్నోక గోతిలో వుంచి ఇంధనం నిండుగా ఉంచి అగ్నితో దహింపజేయుడు. అప్పుడు నాకు తొలి రూపము సిద్దింపగలదు.నీ భార్య లభించు విధానమును కూడా వివరింపగలను. అనంగానే రాముడు లక్ష్మణునిచేత పెద్ద గోతిని తీయించి,అందు కాష్టముల్ను వేసి,అగ్నితో కబంధుణ్ణి దహింపజేసెను. అందుండి అతని యధారీతిని దేహము స్వర్ణాభరణ భూషితమై,మన్మధుని మించిన సుదరాకృతితో తేజరిల్లెను. అంతట అతను రామునికి ప్రదక్షిణ పూర్వకముగా సాష్టాంగ దండ ప్రమాణమము చేసి, భక్తి భావముతో మనము ఉప్పొంగగా,గర్గిరిక స్వరముతో- అనంతుడవూ, ఆధ్యంత రహితుడవైన రామా! రఘువంశ సోమా! మనోవాక్కాయములకు అందనివాడవు. యోగులకు కూడా దుర్భేధ్యమైన విధముగా నీ తేజము నా మనోవాక్కాయములను నుల్లసింప చేస్తున్నది.నీవుమోక్షరూపుడవు.ఈ పదేనాలుగు లోకములూ నీ అవయవములు,మీ పాదమూలము పాతాళమున, మడమలు మహాతలమున రెండు చీలమండలు రసాతలము. తలాతలమున,మోకాళ్ళు సుతలమునల తొడలు,వితల అతలమున కటి భాగమునకు వెనుక దిగువ గల ప్రదేశము మహిలోకము,భువర్లోకమున నాభి,జ్యోతిర్లోకమున వక్షస్థలము,మహర్లోకమున కంఠము,జనో లోకమున వదనము, తపోలోకమున నొసలు,సత్యలోకమున మస్తకము,ఉండులయేగాక రామచంద్రా! ఇంద్రాది లోకపాలన గణము మీ బాహువులు,వీనులు దిశలు,అశ్వినులు,నాసిక, అగ్ని ముఖము, ప్రభూ ! సూర్యుడు నీ నేత్రము,చంద్రుడు మనసు, కాలమా భ్రూభంగిమ,బృహస్పతి బుద్ధి-నిర్వికారా,ప్రశాంత ప్రసన్న మూర్తీ-రుద్రుడు నీ అహంకారము. వేదములే నీ వాణి,యముడే నీ కోరలు,నక్షత్రగణములు నీ దంతములు,

మిగతా ప్రక్కపేజీలో . . .

## 12వ పేజీ తరువాయి భాగం . . . . .

సర్వులను మోహిం పచ్చేయు లాస్యము నీ మాయ,సృష్టి మీ కటాక్షము నీముంగిట భాగము. ధర్మము,వెనుకటి భాగము అధర్మము రఘువంశో త్తమా! రేయింబవళ్ళు నీ నిమేష ఉ న్వేషములు,సప్తసాగరములు, నీ కుక్షి నదులు,నీ నాడులు ప్రభూ! వృక్షములు, ఓషధములు, నీ రోమములు,సృష్టి,నీ వీర్యము, జ్ఞానశక్తి,నీ మహిమ ఇదియే నీ స్థూల శరీరము ప్రభూ. ఎవరూ నీ స్థూల శరీరమును మనసున స్థిరముగా నుంచుకొనెదరో వారు అనాయాశముగా ముక్తు డగును.

అటుపిమ్మట ఆత్మ పొందదగునవి ఏమియూ లేవు. కావున ప్రభూ! సదా నేను నీ స్థూల రూపమునే సదా స్తుతించు చుండును. తధ్యానము వలన శరీరము పులకించి,హృదయ మున అనురాగ ఉత్పన్నమగును. రామప్రభూ! ఎవడు నీ విరాట్ రూపమును మనసున ధ్యానించునో వెంటనే అతనికి ముక్తి కలుగును. కానీ నాకావశ్యము లేదు. నేను ఈ రామ స్వరూపమునే చింతించెదను. నామనమున ఈ రూపమునే దునుర్ధారివై శ్యామల రూపుడువై జటావల్క భూషితుడవై కరుణా వయస్కుడవై కరుణ మనస్కురడవై అనుజుడు లక్ష్మణునితో కలిసి సీతను వెతకుతూ వచ్చిన నేటి రూపమే నా మనమున నిలుచు గాక.

ఈరూపముననే కదా సర్వజ్ఞుడైన శంకరుడు పార్వతీ సహితుడై సర్వదా ధ్యానించుచూ,ముముక్షువులైన వారికి కాశీ యందు బ్రహ్మవాచకమైన రామతారకమును ఉపదేశించుచూ, సంతుష్టమానసుడై ఉండునది. సీత నాధా! నీవు నిశ్చయముగా పరమాత్ముడవే. నీ మాయచే మోహితులైన జనులెల్లరూ నీ వాస్తవ రూపమును తెలియలేదు. రామా! పరంధామా! పర మాత్మా! నీకు నా నమస్కారములు. జగన్నాధా నీమాయ నన్ను ఆవహించకుండునట్లు అనుగ్రహింపుము.

**మిగతా వచ్చేనెలలో . . .**



జూన్ 15వ తేదీన ఆంధ్రప్రదేశ్‌బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ యం.డి.చెంగవల్లి వెంకట్ అధ్యక్షతన 13జిల్లాల కోఆర్డినేటర్లతో తొలి సమావేశం జరిగింది.

## బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం


కైకలూరు: బ్రాహ్మణ సంఘ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేసి, సంఘ అభివృద్ధికి పాటుపడాలని మాజీ యం.యల్.సి కె.విఠల్‌రావు అన్నారు. జూన్ 22వతేదీన బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ సర్వీస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాన్ని కైక లూరు బ్రాహ్మష సంఘ అధ్యక్షులు అడవి కృష్ణ అధ్యథన జరిగింది. ఈ సమావేశానికి వెల్ఫేర్ సంఘ రాష్ట్రప్రధాన కార్యదర్శి కానూరి సతీష్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం బ్రాహ్మణ సంఘ సంక్షేమానికి వెల్ఫేర్ కార్పొరేషన్‌ను ప్రారంభించిందని దీని ద్వారా బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషిచేస్తామన్నారు సందర్భంగా కైకలూరు సంఘ ఆధ్వర్యంలో పేద విద్యార్థి రుద్రపాక సాధనకు రూ. 35వేలు విలువగల లాప్‌టాప్‌ను,రోడ్డు ప్రమాదంలో గాయపడిన అంగవైకల్యం నొందిన దొడాలి గ్రామానికి బాలాజీశర్మకు రూ.15 వేలు,అనారోగ్యంతో బాధపడుతున్న మాచిరాజు సీతామహాలక్ష్మికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి. టి.సి.సభ్యురాలు బొమ్మనబొయిన విజయలక్ష్మి,డా॥ ప్రశాంతి, యం.ఇ.ఓ.నిమ్మగడ్డ బాలాజి, సబ్ రిజిస్ట్రార్ రమాదేవి, రిటైర్డ్ తహశిల్దార్ ఆచార్యులు, సంఘనాయకులు ఆత్రేయబాబు తదితరులు హాజరయ్యారు.



పేద విద్యార్థి సాధనకు ల్యాప్‌టాప్ అందచేస్తున్న మాజీ ఎంఎల్‌సీ కమ్మిలి, సతీష్‌శర్మ తదితరులు





బ్రాహ్మణమహాసభ,దక్షిణ సింహపురి బ్రాహ్మణ సేవా సంఘం సంయుక్తం గా నిర్వహించిన ఆర్.వెంకట్రామన్ వితరణతో కల్లూరుపల్లి మండల పరిషత్ మైన్ పాఠశాల అంగన్‌వాడికి చెందిన 60మంది విద్యార్థులకు భోజన పళ్ళెములు,గ్లాసులు,పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘనాయకులు రాళ్ళపల్లి రామ సుబ్బారావు,జి.వి.శివన్నారాయణ, ఆర్.వి.యస్.ప్రసాద్,డా॥పరాశర మల్లికార్జునరావు, కె.వి.రాఘవేంద్ర, ఉపాధ్యాయులు ఉమా, రాజ్యలక్ష్మి,విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.



**'యజ్ఞోపవీతం' జీవితచందా రూ.2000/-మాత్రమే. జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావంతన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**

# ముగ్గుకున్న ప్రాధాన్యత ఏమిటి? ఏముగ్గును ఎక్కడ ఎప్పుడు వేయాలి?





గడప గేటు ముందు ముగ్గులో భాగంగా గీసి రెండు కాడగీతలు ఇంటిలోనికి దుష్టశక్తులు రాకుండా నిరోధిస్తాయి. ఇంట్లో వున్న లక్ష్మీదేవిని బయటకు వెళ్ళకుండా చూస్తాయి. ముగ్గువేసి,దానికి నాలుగు వైపులా రెండేసి అడ్డగీతలు గీస్తే అక్కడ శుభ కార్యాలు,మంగళకరమైన పనులు జరుగుతున్నాయని గుర్తు. పండుగసమయంలో ఈ విధంగా ఖచ్చితంగా వేయాలి. ఏ దేవతా పూజ చేస్తున్నా,దైవాన్ని వుంచే పీఠమీద మధ్యలో చిన్న ముగ్గు వేసిన నాలుగు వైపులా రెండేసి గీరలను తప్పక గీయాలి. నక్షత్రమాకారం వచ్చేలా గీతలలో వేసిన ముగ్గు భూత,ప్రేత,పిశాచాలను ఆ దరిదాపులకు రాకుండా చూస్తుంది. ఇంతేకాదు. మనం వేసే పద్మాలు,చుక్కలు ముగ్గులలో కూడా మనకు తెలియని అనేక కొణాలు దాగివున్నాయి. అవి కేవలం గీతలే కాదు. యంత్రాలు కూడా. యంత్ర,తంత్ర శాస్త్ర రహస్యాలతో కూడి వుండడం వలస మనకు హాని కలిగించే చెడ్డ శక్తులను దరి చేరనీయవు. అందుకే ఏ ముగ్గునైనా తొక్క కూడదు. తులసి మొక్క దగ్గర అష్టదళ పద్మం వేసి దీపారాధన చేయాలి. యజ్ఞయాగాదులలో యజ్ఞ గుండంమీద నాలుగు గీతలతో కూడిన ముగ్గు వేయాలి. దైవ కార్యములలో కూడా నాలుగు గీతలతో కూడిన ముగ్గు వేయాలి. నూతన వధూవరులు తొలిసారి భోజనం చేసే సమయంలో వారి చుట్టుప్రక్కల లతలు,పుష్పాలు,తీగలతో కూడిన ముగ్గులు వేయాలి. దేవతా రూపాలను,ఓం,స్వస్తిక్,స్త్రీ గుర్తులను వేసిన ముగ్గులు వేయకూడదు. ఒకవేళ వేసినా తొక్కకూడదు. ఏ స్త్రీ అయితే దేవాలయంలోను అమ్మవారు శ్రీమహావిష్ణువు  ముందు నిత్యం ముగ్గులు వేస్తుందో ఆస్త్రీకి ఏడు జన్మల వరకు వైధవ్యం రాదని,సుమంగళిగానే మరణిస్తుందని దేవీ భాగవతం, బ్రహ్మాండపురాణం చెబుతున్నాయి. పండుగ వచ్చింది కదా అని నడవడానికి చోటు లేకుండా ముగ్గులు పెట్టకూడదు. మనం రోజూ ముగ్గులు వేయలేక పెయింటుతో పెట్టేస్తాం,దాన్ని ముగ్గుగా శాస్త్రం అంగీకరించదు. ఏరోజుకారోజు బియ్యంపిండితో ముగ్గు పెట్టాలి.రోజూ ఇంటిముందు వెనుక భాగంలో తులసిమొక్క దగ్గర దీపారధన చేసే ప్రదేశంలో ముగ్గు వేయాలి. ముగ్గు పాజిటివ్ దైవ భక్తులను ఇంట్లోకి ఆకర్షిస్తుంది.

ముగ్గులు ఒకొప్పుడు సూచకాలుగా పనిచేస్తుంది. పూర్వం రోజూ హిందవులు,సన్యాసులు,బ్రహ్మాచారులు ఇళ్ళిళ్ళూ తిరిగి భిక్ష అడిగేవారు ఏ ఇంటి ముందైనా ముగ్గులేకుంటే ఆ ఇంటికి వెళ్ళేవారు కాదు. వారే కాదు అడుక్కునేవారు కూడా ముగ్గులేని ఇళ్ళకు వెళ్ళి అడుక్కోనేవారు కాదు. ముగ్గులేదంటే అశుభానికి గుర్తు. అందుకే మరణించిన వారికి శ్రాద్ధకర్మలు చేసే రోజున ఇంటి ముందు ఉదయం ముగ్గు వేయరు. శార్ధకర్మ పూర్తిఅయిన వెంటనే ఆ మధ్యాహ్నామైనా ముగ్గు వేస్తారు. ముగ్గు వెనుక సామాజిక, మానసిక,ఆరోగ్య,ఆధ్యాత్మికమైన అనేక కోణాలు దాగి వున్నాయి.

## లోకహితం కోసం శివుడు ఎన్ని రూపాలు ధరించాడు...?

ఓంకారేశ్వరుడైన శివుడు లోకహితం కోసం ఎన్ని రూపాలు ధరించాడు. ఈ విషయం పై శివపురాణం ఓ సారి తిరగేస్తే, అందులో శివుడు **ఎనిమిది రూపాలు** ధరించినట్లు పేర్కొంటోంది.అవేంటంటే..



**రుద్రుడు:** దు:ఖనివారకుడైన అగ్నిని అధిష్టించి ఉంటాడు.

**శర్వుడు:** జీవుల మనుగడ కోసం భూమిని అధిష్టించి ఉంటాడు.

**భవుడు:** ఈ జగానికి అత్యంతావశ్యకమైన జలాన్ని అధిష్టించి ఉంటాడు.

**ఉగ్రుడు:** జగత్తు కదలికలకు కారకుడైన వాయువును అధిష్టించి ఉంటాడు.


**భీముడు:** ఆకాశాన్ని ఆశ్రయించి ఉంటాడు.

**పశుపతి:** సంసారబద్ధులైన జీవులను పాపవిముక్తులను చేసేందుకై జీవాత్మను అధిష్టించి ఉంటాడు.

**ఈశానుడు:** ఈ చరా చర జీవులను శాసించే సూర్యునిలో ప్రకాశిస్తుంటాడు.

**మహాదేవుడు:** తన చల్లని కిరణాలతో జీవులను పాలించు చంద్రునిలో ప్రకాశిస్తుంటాడు.


# నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ గురించి ...



Sri. Peri Sastry Peri, President



Smt. Dr. Ch. Swarajya Lakshmi, Vice-President



Sri. Abhijith Jayanthi, CEO

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పోరేషన్ అనుబంధంగా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి రూ. 20కోట్ల నిధులు కేటాయించారు. ఈ సొసైటీ 31-10-2015న,కమీషనర్ ఆఫ్ సొసైటీ వారి వద్ద రిజిష్టర్ కాబడింది.

ఈ సొసైటికి అధ్యక్షులుగా పేరి శాస్త్రి,ఉపాధ్యక్షురాలిగా డా॥ సిహెచ్.స్వరాజ్యలక్ష్మి,సి.ఇ.ఓగా అభజిత్ జయంతి,సభ్యులుగా సభ్యులుగా ఆలూరి జయశంకర్,కొలుకుల చంద్రశేఖర్,తిరుమలేశ్వరరావు,మైలవరపు బాలసుబ్రహ్మణ్య శర్మ,రాణి శ్రీనివాస శర్మ,వెల్లంకి భానుమూర్తి,తిరుమల ప్రకాష్,కో ఆప్షన్ సభ్యులుగా బ్రాహ్మణ వెల్ ఫేర్ కార్పొరేషన్ యం.డి.చెంగవెల్లి వెంకట్,కార్పొరేషన్ జనరల్ మేనేజర్ గంటి భవాని శంకర్‌లను నియమించారు.

ఈ క్రెడిట్ సొసైటి కి కేటాయింపబడిన రూ. 20కోట్లలో రూ. 15కోట్ల రూపాయలను వడ్డీలేని వివిధ రకాల రుణాలను ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు ముందుగా స్త్రీ శక్తి పేరుతో బ్రాహ్మణ మహిళలకు గ్రూప్ జె.యల్.జి.మైక్రో క్రెడిట్ స్కీమును రూపొందించారు. ఒక్కొక్క గ్రూపుకు రూ. 25వేల రూపాయల ఋణం అందజేయాలని నిర్ణయించారు. ఒక ఏడాదిలోగా ముగిసే ఈస్కీము వడ్డీలేని రుణంగా రూపొందించినా 1శాతం వడ్డీని వసూలు చేసి,ఆమొత్తాన్ని ఆ గ్రూపు పేరుతో జమ చేస్తారు.

ఈ స్కీము ప్రచారం అంతంత మాత్రంగానే సాగుతున్నది. కార్పోరేషన్ బాధ్యులు అక్కడక్కడ సమావేశాల్లో వెల్లడించడం తప్ప పూర్తిగా ఎవరికీ బోధపడలేదు. అందుకే రాష్ట్రంలో ఎక్కడా ఈ పథకం ప్రారంభింపబడలేదు. అయితే జూన్‌నెలలో కార్పొరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్ కృష్ణారావు శ్రీకాకుళంలో శ్రీకారం చుట్టినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. అక్కడ నుండి మొదలు పెట్టి అన్ని జిల్లాల్లో కూడా విస్తరిపంచేయాలని భావిస్తున్నారు.ముఖ్యంగా ఈ సొసైటీలో సభ్యత్వం మరియు షేర్‌క్యాపిటల్ (100+500=600) లు చెల్లిస్తేకానీ ఈ వడ్డీలేని ఋణాలు పొందేందుకు వీలు లేదు.

ఈ సొసైటీ ద్వారా భవిష్యత్తులో బ్రాహ్మణ యువతకు మోటర్‌సైకిల్ వంటి వాటి కొనుగోలుకు వడ్డీలేని ఋణాలు కూడా ఇవ్వాలని భావిస్తు అక్కడక్కడ కార్పొరేషన్ బాధ్యులు ప్రెస్‌మీట్లతో వెల్లడించారు.అంతేకాదు... పురోహితులకు వడ్డీలేని వివిధ రకాల ఋణాలు రూపొందించాలని కూడా క్రెడిట్ సొసైటీవారు భావిస్తున్నారు.దేవాలయాల్లో పనిచేసే అర్చకులు మాత్రం ఈ స్కీముల క్రిందికి అర్హులు కారని తెలుస్తుంది.

ఈ క్రెడిట్ సొసైటీ కార్యాలయంను విజయవాడలో ఏర్పాటు చేశారు. చిరునామా: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటి కార్యాలయం,ఫస్ట్‌ఫ్లోర్,40-1-34,యం.జి.రోడ్,వెంకటేశ్వరపురం,విజయవాడ-520010, కార్యాలయ ఫోన్ నెంబర్లు 0899-6668892/93/94/95,(నాలుగు పోను నెంబర్లు వున్నాయి. హైదరాబాద్ నెం. 040-24767879,వెబ్ సైట్:డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.(డాట్) ఏపిబ్రాహ్మణకోఆప.(డాట్) కమ్‌ను క్లిక్ చేస్తే అన్నివివరాలు తెలుసుకోవచ్చు.

ఈ క్రెడిట్ సొసైటీ రూపొందించిన ఋణ దరకాస్తులో పలు వివవరాలు కోరుతున్నారు. బహుశా ఇపుడు బ్యాంకుల్లో గానీ,ఇతర క్రెడిట్ సొసైటీలో లేని నియమనిబంధనలు ఎక్కువగా వున్నట్లు వీటిని పరిశీలించిన పలువురు బ్రాహ్మణ సంఘ నేతలు పెదవి విరుస్తున్నారు. అతిసులువుగా ఎక్కువ మంది వినియోగపడేలా నిబంధనలు వుంటే బాగుండేదని భావిస్తున్నారు. గ్రూప్ సభ్యులందరి కుటుంబసభ్యుల వివరాలు,వారి ధీవీకరణ,ప్రతివారికి వారి కుటుంబ సభ్యులే నామినీగా వుండి ఋణం సొమ్ము చెల్లించగలమని కమిట్ మెంట్ (సంతకం) ఇలా చాలానే నిబంధనల్లో వున్నాయి. ఏ ఆధారమూ లేని మహిళలకు,ఏ కుటుంబసభ్యులు ఆసరా లేని వ్యక్తులకు ఈ వడ్డీలేని రుణాలు వారు వినియోగించుకొనే పరిస్థితి లేదనే చెప్పాలి.వారికోసం కొంత సడలింపు నిబంధనలు చేస్తే మరింత మంది మహిళలు వినియోగించుకొనే అవకాశం వుంది.

**నాలుకను అదుపులో పెట్టుకోవడమే నిజమైన యోగసాధన.**

# సూర్య-చంద్ర సిద్ధాంతాల వ్యత్యాసం ఆరు రోజుల తేడాతో కృష్ణాపుష్కరాలు

3-8-2016 నుండి గురుడు కన్యరాశి ప్రవేశం కాన ఆరోజు నుండి 12రోజులు కృష్ణాపుష్కరాలు కృష్ణానదీ ప్రవాహము లందు జరుగును. పుష్కరరాజు 3కోట్లా 50లక్షల తీర్థములతో కూడి కృష్ణానదియందు ప్రవేశించును. కాన యావన్మంది కృష్ణాపుష్కర ప్రయుక్త స్నాన,దాన తీర్థ,ప్రార్ధాది ధర్మములు ఆచరించిన కృష్ణా పుష్కర పుణ్యమును పొందగలరు.గత అనేక పుష్కరములు ప్రాచీన సూర్యసిద్ధాంత ప్రకారం ,గత సంవత్సరం గోదావరి పుష్కరాలు ప్రభుత్వం నిర్ణయించిన 14వ తేదీ నుండి గాక, ఆ సిద్ధాంత రీత్యా 7-7-2015నుండి లక్షలాది ప్రజలు పుష్కరాలు ప్రారంభించిరి.ఇది పిడపర్తి పెదపూర్ణయ్య గారి పంచాంగం ప్రకారం ఇలా వుంది. ములుగు రామలింగేశ్వర వర ప్రసాదు వారి పంచాంగం ప్రకారం 12-8-2016 నుండి కృష్ణాపుష్కరాలు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.23-8-2016వ తేదీతో ముగియనున్నట్లు పేర్కొన్నారు. చంద్రసిద్ధాంత ప్రకారం ఇలా వ్యత్యాసం ఏర్పడింది.

## కృష్ణా పుష్కర కాలములో 12 రోజులలో చేయవలసిన దానములు

| రోజు | తేదీ | వారము | దానము |
|---|---|---|---|
| 1. | 12-8-2016 | శుక్రవారము | బంగారము, వెండి ధాన్యము, భూమి, అన్నశ్రాద్ధములు |
| 2. | 13-8-2016 | శనివారము | ఆవు, వస్త్రము, రత్నములు, ఉప్పు |
| 3. | 14-8-2016 | ఆదివాంము | పండ్లు, కూరగాయలు, బెల్లము, గుఱ్ఱము |
| 4. | 15-8-2016 | సోమవారము | నెయ్యి, నూనె, తేనే, పాలు |
| 5. | 16-8-2016 | మంగళవారము | ధాన్యము, నాగలి, ఎద్దులు, దున్నపోతులు |
| 6. | 17-8-2016 | బుధవారము | మంచి గంధపు చెక్కలు, కర్పూరము, కస్తూరి, ఔషధములు. |
| 7. | 18-8-2016 | గురువారము | ఇల్లు, వాహనము, కుర్చీ, మంచము |
| 8. | 19-8-2016 | శుక్రవారము | గంధపు చెక్కలు, పువ్వులు, కందమూల ఫలాదులు, అల్లము |
| 9. | 20-8-2016 | శనివారము | పిండప్రదానము, కన్యాదానము, |
| 10. | 21-8-2016 | ఆదివారము | కూరలు, సాలగ్రామము, ముత్యములు, వెండి, పువ్వులు |
| 11. | 22-8-2016 | సోమవారము | గుఱ్ఱము, ఏనుగు, యజ్ఞోపవీతము, పుస్తకము, తాంబూలము |
| 12. | 23-8-2016 | మంగళవారము | షోడశమహాదానములు, నువ్వులు, మేకలు |

## ఆత్మీయ హితకారణి సమాజము

గత నెలలో సెల్ నెం. తప్పుగా ప్రచురించబడింది. కరెక్టు నెం:9849648420

**14-1-204,చిత్రపురికాలనీ, కాజాగూడా,హైదరాబాద్-5000104**

*త్వరలో రాబోవు గోదావరి అంత్య పుష్కరములలోను,కృష్ణా పుష్కరాలలోను*

*పింఢ ప్రదానములు,అన్నశ్రాద్ధములు నిర్వహించువారికి సవినయ విన్నపము !*

**ఆత్మీయ ఆస్తిక మహాశయులందరికి నమస్కారం! ఈ2016వ సంవత్సరంలో జులై 31వతేదీ నుండి ఆగష్టు 11వ తేదీ వరకు గోదావరి నదికి అంత్యపుష్కరములు. ఆగష్టు 12వ తేదీ నుండి 23వతేదీవరకు కృష్ణానదికి పుష్కరములు వచ్చుచున్నవి.** ఈ సందర్భములను పురస్కరించుకుని దేశభక్తి,దైవభక్తి,పితృభక్తి,సమాజసేవ ప్రధాన లక్ష్యములుగా గల **ఆత్మీయ హితకారిణి సమాజం** గోదావరి అంత్య పుష్కరములకు కొవ్వూరు లోను, కృష్ణాపుష్కర ములకు విజయవాడ, వేదాద్రి పుణ్యక్షేత్రములలోను పిండప్రదానములు,తీర్థవిధులు, అన్నశ్రాద్ధములు నిర్వహించు కొనువారి సౌకర్యార్థం బ్రాహ్మణుల ఏర్పాటు,పూజాసామాగ్రి సరఫరా,వసతి, భోజన సౌకర్యములు ఏర్పాటు చేయ సంకల్పించినది. **ముందుగా సంప్రదించినవారికి మాత్రమే ఈ ఏర్పాట్లు చేయగలము.** కాబట్టి అవసరమైన వారు ప్రతిరోజూ సాయంకాలం గం॥6-8గం॥లమధ్య సంప్రదించి, మాసేవలు వినియోగించుకోవలసిందిగా సవిన యంగా కోరుతున్నాము.

**ముఖ్యగమనికలు:-1.పితృకార్యక్రమము నిర్వహించుటకు పిల్లలు,జ్ఞాతులు అందుబాటులో లేనివారికి మేమే కర్తను ఏర్పాటు చేయగలము.2.ఆత్మీయ హితకారిణి సమాజము అపర కర్మలు మరియు ఇతర పితృకార్యక్రమములు నిర్వహించుకొనువారి సౌకర్యార్థం కొవ్వూరులో గోదావరి తీరంలో ఏర్పాటు చేసిన ధార్మిక భవన సేవలు దేశంలోని ఏ ప్రాంతం వారైనా ఉపయోగించుకో వచ్చును.** *ఇతర వివరముల కొరకు -*

**యస్.యస్.వాజ్‌పాయ్,**యం.ఏ., వ్యవస్థాపకులు, ఆత్మీయ హితకారిణి సమాజం,సెల్: **9849648420.**



# మతాన్ని ద్వేషించనిది వైదిక ధర్మం-యం.వి.ఆర్.శాస్త్రి.





'వేదం, వేదిక్ లిటరేచర్' అంశంపై మాట్లాడుతున్న ఆంధ్రభూమి సంపాదకులు ఎంవిఆర్ శాస్త్రి

హైదరాబాద్: పూర్వకాలంలో విశ్వమంతటా వేదం. వేదసంస్కృతి,వేదఘోష తాండవించేవని ఆంధ్రభూమి సంపాదకులు యం.వి.ఆర్.శాస్త్రి పేర్కొన్నారు. వేదభారతి రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని రామచంద్రాపురంలోని బి.హె,యల్ టౌన్‌షిప్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం హాలులో వేడుకలు జూన్ 18న నిర్వహిం చారు. ఈ సందర్భంగా సాయంత్రం ఏర్పాటుచేసిన వేదం. వేదిక్ లిటరేచర్ అనే అంశముపై పలువురు ప్రసంగించారు. ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ ఏ మతాన్ని ద్వేషించనిది వైదిక ధర్మం మాత్రమేనని అన్నారు. వేద విజ్ఞానంపై అమెరికాలో పరిశోధ నలు జరుగుతున్నాయంటే దాని గొప్పతనం ఏమిటో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వేల సంవత్సరాల క్రిందటే దక్షిణ అమెరికా,సెంట్రల్ అమెరికాలో గొప్ప హైందవ దేవాలయాలు వేద సంస్కృతి విరసిల్లిన దాఖలాలు వున్నాయని మెక్సికో అధికార చరిత్ర చెబుతున్నదని పేర్కొన్నారు. అమెరికాను కొలంబస్ కనుగొన్నాడన్నది అబద్ధమని, కొలంబస్ పుట్టుకకు వేయి సంవత్సరాల క్రిందటే కంబోడియా, వియత్నాంల నుంచి మన వేద నాగరికత అమెరికా ఖండమంతా విస్తరించిందనడానికి పురావస్తు త్రవ్వకాల సాక్ష్యాలు వున్నాయని ఆయన చెప్పారు. వేదాలను ప్రపంచమంతా గుర్తించిన దేశంలో మాత్రం మేధావి వర్గాల్లో వాటి పట్ల గౌరవం కొరవడిందని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. దేశంలోని కుహనా మేధావుల్లో వేదసంస్కృతిని దానికి పట్టుగొమ్మ అయిన సనాతన ధర్మాన్ని ద్వేషించేవారే అధికంగా వున్నారని ,వేద ధర్మాన్ని విశ్వసించేవారిని శాంత స్వభావులుగా ముద్రవేసుకున్నారని అన్నారు. వైదికాన్ని పునరుద్ధరించాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తుందని, అందులో అందరూ భాగస్వామంయం కావాలని పిలుపునిచ్చారు. ఈస్టిండియా కంపెనీ భారతదేశాన్ని పాలించినపుడు మన కరెన్సీపై లక్ష్మీదేవి,సీతారాముల చిత్రాలను ముద్రించారని తెలిపారు. ప్రపంచంలోనే ముస్లీములు ఎక్కువగా ఇండోనేషియా కరెన్సీపై లక్ష్మీదేవి,గణేష్‌ను ఫోటోలను ముద్రించడం గమనార్హం. ఫిలిప్పిన్స్ పార్లమెంటులో దశాబ్దం క్రిందటే మనువు విగ్రహం ఏర్పాటు చేయడం గొప్పవిషయమన్నారు. ప్రపంచమానవాళికి ప్రప్రథమ సర్వశ్రేష్టమైన శాసనకర్త మనువు అని విగ్రహం క్రింద వ్రాసి వుండడం విశేషమని అన్నారు. భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాకుడు యల్.వి.గంగాధరశాస్త్రి మాట్లాడుతూ భగవద్గీతను వారసత్వ సంపదగా అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. భగవద్గీత ధర్మోపదేశం కార్యోపదేశం బోధించాలని చెప్పారు. ప్రాశ్చాత్య సంస్కృతి మోజులో పడి,భారతీయ సంస్కృతి మర్చిపోవద్దని సూచించారు. వేద భారతి వ్యవస్థాపకులు డా॥ ఆర్.వి.యస్.యస్. అవధానులు జ్యోతిషశాస్త్రంలో ముఖ్యంగా పంచాంగాల గణితంలో ఏర్పడిన గందరగోళాన్ని రూపుమాపడాన్ని తమవంతు కృషిచేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో వెంకటేశ్వర దేవాలయ కమిటి అధ్యక్షులు రమణ,కార్యదర్శి కృష్ణ,బి.హెచ్.యల్.ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ (రిటైర్డ్) కె.యల్.వాసుదేవరావు పాల్గొన్నారు.

## ఒంగోలులో విద్యార్థులకు ఉచితంగా నోటుపుస్తకాల పంపిణి



ఒంగోలు: థార్మిక ప్రబోధకులు సద్గురు శివానందమూర్తి ఆరాధన సందర్భంగా స్థానిక శ్రీగాయత్రి ఆధ్యాత్మిక సంస్కృతి మండలి ఆధ్వర్యంలో లాయరుపేటలోని సత్యసాయి ప్రేమ అనాథ ఆశ్రమములో విద్యార్ధులకు నోటు పుస్తకాలను పంపిణీచేశారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆధ్యాత్మిక రచయిత శ్రీరాములు శ్రీశివానంద ఆధ్యాత్మిక ప్రవచనాల ద్వారా ఎందరో ప్రభా వితుయ్యారని,వారి వారి జీవితాలను తీర్చిదిద్దుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలి అధ్యక్షులు మైనంపాటి సాయికుమార్, సత్యసాయి అధ్యక్షులు మంత్రి శ్రీరామ మూర్తి,కార్యదర్శి కారంచేటి రవికుమార్‌కోశాధికారి యం.వి.ఆర్.కె.ప్రసాద్, లయిన్స్‌క్లబ్ అధ్యక్షులు మహంకాళి వెంకట శేషయ్య,అంబడిపూడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుడిగా మీరు గర్వపడాలంటే యజ్ఞోపవీతం" మీ ఇంట్లో ఉండాల్సిందే!




# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటివిశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

## దశరథుడు

**శ్రీ**మహావిష్ణువు ధర్మసంస్థాపనార్థము శ్రీరామావతారము అవతరించుటకై సూర్యవంశములో ప్రముఖుడు, ధర్మపరిపాలకుడు, యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించినవాడు,ప్రజారంజకుడు,శతృదుర్భేద్యమగు రాజ్యభారమును వహించువాడడగు దశరథుని ఎన్నుకొనెను. రావణ,కుంభ,కర్ణాధి రాక్షస సంహార నిమిత్తం శ్రీమహావిష్ణువు నరావవతారము పలువురు దేవతా ప్రముఖులు తమ తమ అంశాలతో వానరుల రూపంలో జన్మించుటకు బ్రహ్మరహస్యముగా దేవతాసభలో నిర్ణయించబడెను.

దశరథునికి కౌశల్య,సుమిత్ర,కైకేయి అను ముగ్గురు భార్యలు కలరు. వారి వలన చాలాకాలము వరకు సంతానం లేదు. ఇది అతనికి తీరని మనోవేధనను కలిగించెను. మంత్రివర్గమును,ఋషులను,ప్రముఖులను సంప్రదించిన మేర **"పుత్రకామేష్ఠి యాగం"**ను ఋష్యశృంగ మహాముని ఆధ్వర్యంలో నిర్వహించెను. ఆయాగ ఫలితముగా యజ్ఞపురుషుడు జన్మించి,ఒక దేవతాదత్తమగు పాయశంను దశరథుడు అందుకొనెను. దానిని తన భార్యలకు ఇవ్వగా వారు భక్తి ప్రవర్తులతో స్వీకరించి నవ మాసాలు మోసి రామ,లక్ష్మణ,భరత,శతృఘ్నులను నలుగురు బాలురను సంతానముగా పొందిరి.

శ్రీరామ జననం దశరథుని హృదయాల్లోసమును ,సంతోషమును కలిగించెను. వివాహానికి ముందు దశరథుడు దేవతల ప్రభువైన ఇంద్రుని వలె శంభరాసురుడిని ఎదిరించి పోరాడెను. ఆ యుద్ధానికి కైకను తోడు తీసుకు వెళ్ళెను. ఆ యుద్ధకీలక సమయములో సమయోచితంగా పాల్గొని భర్తకు విజయమును కలిగించెను. ఆ జయోత్సవం వేళ రెండు వరాలను కైకకు ఇచ్చెను. మరొకసారి వేటకు వెళ్ళి హృదయవినోదం జరిపి పలు క్రూరజంతువులను సంహరించి,దప్పిక కలవవాడై ఒక సరస్సుకు చేరెను. ఆ మధురజలాలు త్రాగబోవునపుడు నీరు త్రాగడానికి వచ్చిన మృగమనుకొని ముని బాలకుడ్ని శబ్ధభేది అను విద్యను చరసంధానం చేసి అతని మరణానికి కారకుడయ్యెను. శబ్ధభేరి అనగా చెవులతోనే విని దూరంగా వున్న జంతువులను వేటాడడం అని అర్థం. ఆ ముని కుమారుడు శ్రావణకుమారుడు. అతని తల్లిదండ్రులు వృద్ధులు మరియు అంధులు.కుమారుడి మరణవార్త విని పట్టరాని గర్భశోకంతో దశంధుని శపించిరి. నీవు కూడా నావలె కుమారుని వియోగముతో ఏడ్చి ఏడ్చి మరణించుతావనిరి.

ఆ తర్వాత అయోధ్యకాండలో మంధర మాటవిని కైక తన భర్తను రెండు వరాలు కోరెను. భార్య అందచందాలకు దాసుడైవాడు తాము ఇచ్చే వరాలకు కూడా బానిస కావలసి వస్తుంది. కైక కేకయ నగర రాజు కుమారై. యుద్ధ విద్యలో ఆరితేరినది. కానీ తల్లి గుణాలు కొన్నింటిని పుణికి పుచ్చుకొనుట వలన మొండిపట్టును,పట్టిన పట్టుకు పట్టు విడువ లేక పోవడంతో దశరథుడు శ్రీరాముని నోటితో వనవాసమునకు వెళ్ళమని చెప్పలేని తీవ్ర మానసిక దు:ఖ పరిస్థితులలో కోప గృహమున మౌనం దాల్చెను. కైకేయే శ్రీరాముని పిలిచి తండ్రిగారు కోరమన్నట్లుగా రెండు వరాలు అప్పజెప్పెను. తండ్రి మాటను అబద్ధం చేయుట ఇష్టం లేక అంతకుముందుండే పూర్వీకుల గౌరవాన్ని తగ్గించలేక వనవాసానికి భార్యతమ్ముళ్ళతో పయనమై వెళ్ళెను. ఆ తర్వాత దశరథుడు మరణం అయోధ్యకు పాలకుడు లేని వైధవ్యం ఏర్పడెను. 14సం॥ల వరకు సింహాసనమును రామపాదుకలు భరతుని ఆధ్వర్యంలో పరిపాలన చేసెను.

రావణ సంహారం అనంతరం ఇంద్రాణి దివ్య విమానములో శ్రీరాముని దర్శించి దివ్యాశీస్సులు అందించెను. రామవనవాసము దేవతారహస్యమని అందులకు కైక ఏమాత్రము బాధ్యురాలు కాదని దశరథుడే స్వయముగా అంగీకరించెను. శ్రీరాముని కనిన ఘనత కౌశల్యాదశరథులకే దక్కెను. దశథుని సుభిక్షపాలననే 30వేల సంవత్సరాలకు పైగా శ్రీరాముడు ధర్మవంతంగా పాలించి **రామరాజ్యమని** పేరు పొందగలిగెను.

మిగతా వచ్చేసంచికలో . . .

### కడప అర్చక సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక

కడప: శ్రీరాజరాజేశ్వరి దేవస్థానం నందు కడప నగర బ్రాహ్మణ అర్చక సంక్షేమ సమాఖ్యావారు నూతన కార్యవర్గం ఎన్నికోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా కే.వి.పార్ధసారధి,యం.ప్రసాద్‌శర్మ,చక్రవర్తుల ఆంజనేయశర్మ,బ్రాహ్మణపల్లి చంద్రమౌళి శర్మ అధ్యక్షులుగా పిడతల గోపాలకృష్ణశర్మ,ఉపాధ్యక్షులు హేమకుమార్,నరసింహాచార్యులు,ప్రధాన కార్యదర్శి యనమండ్ర మురళీ జగన్నాధ్ శర్మ,కోశాధికారి అన్నధానం ప్రసాదశర్మను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.(కైలాససాగర్)


వార్తలు

# అలరించిన సంగీత కచేరి



కడప: స్థానిక రాజరాజేశ్వరీ దేవాలయ ప్రాంగణంలో సంగీత సాగర సేవా సమితి వారి ఆధ్వర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డా॥కె.గోపీనాథ్ మాట్లాడుతూ తన్వయత్వానికి మరోరూపం సంగీతమని అన్నారు. సమాఖ్య అధ్యక్షురాలె శ్రీమతి సరోజినీదేవి ప్రసంగిస్తూ దైవస్మరణకు సంగీతం ఒక సాధనమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖ గాయని శ్రీమతి వసంతలక్ష్మి,ఉమాదేవి, భాగ్యలక్ష్మి,టి.వి.యస్.ప్రకాష్,జి.వెంకటేశ్వర్లు తదితరులు తమ గానంతో సభికులను అలరించారు.సంస్థ నిర్వాహకులు ఉమ, వైదేహి,లలిత,సుబ్రహ్మణ్యం,నాగేంద్రప్రసాద్,కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. శ్రీమతి గాయత్రి వందన సమర్పణ గావించారు.

# కృష్ణాపుష్కర యాత్రికులకు ఉచిత భోజన వసతి



విజయవాడలోని బ్రాహ్మణ వివాహ ఉచిత సమాచార కేంద్రం (శంకరమఠం, హనుమాన్‌పేట) వారు కృష్ణానది పుష్కరాల సందర్భంగా 12-8-16వతేదీ నుండి 12దినములు పుష్కర యాత్రికులకు ఉచిత భోజనవసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. **వేదిక:** విజయవాడ లోని రావిచెట్టుసెంటర్,బ్రాహ్మణవీధి,పన్నీరు ఫక్షన్‌హాలు నందు ఏర్పాటు చేయబడినది. వివరాలకు: 939017 6856,944015 8927, 9490196924లను సంప్రదించవచ్చు.

# మృత్యుంజయ మంత్రం యొక్క ప్రాముఖ్యత




మహా మృత్యుంజయ మంత్రమును మరణం జయించే మంత్రం లేదా త్రయంబక మంత్రం అని అంటారు. మహా మృత్యుంజయ మంత్రము అత్యంత శక్తివంతమైన మంత్రాలలో ఒకటిగా భావిస్తారు. మహా మృత్యుంజయ మంత్రం లార్డ్ శివునికి అంకితం చేయబడింది. ఋషి మార్కండేయ ద్వారా సృష్టించబడిందని చెబుతున్నారు. ఋషి మార్కండేయచే వ్యవహరించబడే ఒక రహస్య మంత్రంగా ఉంది. ఒకసారి చంద్రుడు దక్షరాజుతో నిందించబడి ప్రకాశం కోల్పోయెను. అప్పుడు మార్కండేయుడు ఈ మంత్రాన్ని ఇచ్చి కాపాడెను. మహా మృత్యుంజయ మంత్రం చదవండి **"ఓం త్రయంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం ఉర్వారుకమివ బంధవాన్ మృత్యోర్ ముక్షీయ మామృతాత్"** మంత్రం యొక్క అర్థం అందరికి శక్తిని ఇచ్చే ముక్కంటి దేవుడు, సుగంధ భరితుడు అయిన శివున్ని మేము పూజిస్తున్నాము. పండిన దోసకాయ తొడిమ నుండి వేరుపడినట్లుగానే మమ్మల్ని కూడా అమరత్వం కొరకు మృత్యువు నుండి విడుపించు కాక అని అర్థం. మహామృత్యుంజయ మంత్రం శివుని యొక్క రెండు అంశాలను వివరిస్తుంది. ఒక అంశం ఏమిటంటే మండే మూడు కనులతో ఉన్న దేవుడని చూపిస్తుంది. ఇంకా రెండొవది మరణం భావన ఉన్న సమయంలో రక్షిస్తాడని నమ్ముతారు. కాబట్టి యముడు మానవుల మరణం తీసుకుని మరియు ప్రకృతి సంతుల్యనంను పునరుద్దరించడానికి బాధ్యతను తీసుకొనెను. ఈ కారణంగా మానవులకు భూమి మీద మరణం గురించి బాధ ఎక్కువైంది. అన్ని రకాల భయాలను శాంతింపజేయడానికి మానవజాతికి శివుడు ఈ మంత్రమును ఉపదేశించెను. ఒత్తిడి, విచారం, అనారోగ్యం లేదా ఆకస్మిక మరణ భయం ఏర్పడినప్పుడు ఈ మంత్రం యొక్క శక్తి స్వస్థత చేకూరి కాపాడుతుంది.

**మంత్ర జపం ఎలా చేయాలి?** మంత్రం జపించటానికి రెండు మార్గాలు ఉన్నాయి. ఒక వ్యక్తి ఈ మంత్రమును 108 సార్లు ఉచ్చారణ చేయవచ్చు. ఎందుకంటే మంచి గణాంక ఆధ్యాత్మిక విలువ కలిగి ఉంటుంది. అంతేకాక 12 మరియు 9 గుణకారం మొత్తం 108 అవుతుంది. ఇక్కడ 12 రాశిచక్రాలను, 9గ్రహాలను సూచిస్తుంది. మానవులు అన్ని గ్రహాలు మరియు రాశిచక్ర చిహ్నాలకు బదులుగా జీవితంలో వచ్చే హెచ్చు తగ్గులు తగ్గి జీవితం సులభం మరియు ప్రశాంతంగా ఉండటానికి ఈ మంత్రాన్ని జపించాలి. రెండవది, ఒక వ్యక్తి అసహజ మరణం లేదా తీవ్రమైన వ్యాధి బారిన పడినపుడు పూజారి ఈశ్వరునికి పూజ ఏర్పాట్లు మరియు ఈ మంత్రాన్ని పఠించును. ఈ మంత్రం పగలు లేదా రాత్రి ఏ సమయంలోనైనా జపించవచ్చు. ఇది ఏకాగ్రతను మెరుగుపరిచి మంచి నిద్రకు సహాయపడుతుంది. మహా మృత్యుంజయ మంత్రం యొక్క ప్రాముఖ్యత మహామృత్యుంజయ మంత్రం జపించుట వలన కష్టకాలంలో భయం తగ్గి ప్రశాంతత మరియు ఆనందం తీసుకువచ్చే శక్తి కలిగి ఉంటుంది. ఇది మనస్సు మరియు శరీరంనకు ఒక స్వస్థత బలంగా పనిచేస్తుంది. మంత్రం ఒక వ్యక్తి యొక్క పునర్ యవ్వనమునకు సహాయపడుతుంది. ఇది దీర్ఘాయువు, ఆరోగ్యం మరియు ఒక వ్యక్తి బాగా ఉండటానికి ఒక ఆధారంగా ఉంటుంది. ఈ మంత్రం ఒక వ్యక్తి చుట్టూ మొత్తం ప్రతికూల శక్తిని ఉంచుతుంది. అంతేకాక దైవ కంపనాలను సృష్టిస్తుంది.

**నీమనసులో నీకు ప్రశాంతత దొరకకపోతే మరెక్కడో దాన్ని వెతకడం వెర్రి తనం.**

# 'మన' రమణమూర్తి ఇకలేరు.



**జే**.వి.రమణమూర్తి వెండితెర కథానాయకుడిగా ఎన్నో చిత్రాలలో క్యారెక్టర్ నటుడుగా మరుపురాని పాత్రలు పోషించిన రమణమూర్తి ఇకలేరు. హైదరాబాద్ జూన్ 22వతేదీ గుండెపోటుతో కన్నుమూసారు. అమీరుపేటలో నివాసముండే ఆయన అనారోగ్యానికి గురికావడంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఒక ప్రవేటు వైద్యశాలకు తరలించారు. అయితే తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధృవీకరించారు.

శ్రీకాకుళం జిల్లాలోని లుకులాం అగ్రహారంలో 1933లో జన్మించిన జొన్నలగడ్డ వెంకట రమణ మూర్తికి భార్య,కుమార్తెలు శారదా,నటన,కుమారులు అరుణ్‌కుమార్,హర్షవర్ధన్ వున్నారు. ప్రముఖ నటులు జే.వి.సోమయాజులు సోదరుడైన రమణమూర్తి 1957లో యం.యల్.ఏ చిత్రంతో తెరంగేట్రం చేశారు. 150పైగా చిత్రాల్లోనటించారు.

కథానాయకుడుగా,సహనటుడిగా ప్రేక్షకుని అలరించారు. చివరిగా ఆయన ఆర్య,శంకర్‌దాదా జిందాబాద్,తుమ్మెద లాంటి చిత్రాలలో నటించారు.సైన్స్ పట్టభద్రుడైన జే.వి.రమణమూర్తి సినిమాలలోకి రాకముందు కొంతకాలం ఉపాధ్యాయునిగా పనిచేశారు. ఒక వైపు ఉద్యోగం చేస్తూనే రంగస్థల నటుడిగా దర్శకుడిగా పేరుతెచ్చుకున్నాడు. గురజాడ అప్పారావు వ్రాసిన నాటకం ద్వారా ప్రఖ్యాతి పొందారు. **నాలుగు దశాబ్దాల కాలంలో వెయ్యిసార్లకు పైగా కన్యాశుల్కంలోని గిరీశం పాత్రను పోషిస్తూ అపరగిరీశంగా పేరుపొందారు.**

మరపురాని చిత్రాలెన్నో . ..అలనాటి సినిమాలలో కథానాయకునిగా సైతం ఆయన ఆకట్టుకున్నారు. బావమరదలు సినిమాలో కథానాయకుడిగా ఆయన అభినయాన్ని సినీ అభిమానులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటుంటారు. ఆ చిత్రంలో **నీలిమేఘాలలో..గాలికెరటాలలో ..,హృదయమా..ఓ బేల హృదయమా..,ముక్కోటి దేవతలు ఒకటైనారు..,పయనించే మన వలపుల బంగారునావ...లాంటి పాటలను వింటే** ఆయన నటన గుర్తుకు వస్తుంది. ఇంకా నిత్యకళ్యాణం పచ్చ తోరణం,మంచిమనసుకు మంచిరోజులు,శభాష్ రాముడు తదితర చిత్రాల్లో ప్రాధాన్య గల పాత్రలతో ఆకట్టుకున్నారు.ఆతర్వాత కొన్నాళ్ళు నటనకు దూరమైన తిరిగి అమాయకురాలు చిత్రం ద్వారా పున:ప్రవేశం చేశారు. ఆపై ఎన్నో చిత్రాలలో సహనటుడిగా అలరించారు. కట్టాసుబ్బారావు,కే.విశ్వనాథ్,కె.బాలచందర్ వంటి అగ్రదర్శకుల చిత్రాల్లో ఎప్పటికీ గుర్తుండే పాత్రలు పోషించారు. మాంగల్యబలం,బాటసారి,దొంగలదోపిడి,కటకటాల రుద్రయ్య,మరోచరిత్ర,సిరిసిరిమువ్వ,గోరింటాకు, గుప్పెట మనసు, ఇదికథకాదు,శుభోదయం,ఆకలిరాజ్యం,గడసరి అత్త-సొగసరి కోడలు,సప్తపది,శుభలేఖ,ఆంధ్రకేసరి,కర్తవ్యం తదితర చిత్రాలు రమణమూర్తి నటనావైభవానికి అద్దం పడతాయి. తెలుగుతోపాటు,తమిళంలోనూ నటించి ప్రేక్షకుల్ని అలరించారు.

విద్యావంతుల కుటుంబంలో పుట్టిపెరిగిన రమణమూర్తి చిన్నప్పటినుంచే నాటకాలపై మక్కువ పెంచుకు న్నాడు. స్నేహితులతో కలిసి అసోసియేషన్ ఏర్పాటుచేసి నాటకాన్ని ప్రదర్శించేవాడు. కన్యాశుల్కం నాటకం రమణమూర్తికి కొట్టిన పిండి. **1954లో వెండితెరపై గిరీశం పాత్రని పోషించిన యన్.టి.ఆర్ రమణమూర్తితో మీరు అప్పటికి సినిమారంగంలో లేకపోవడం వలననే నేను ఆపాత్రను చేశా.నిజానికి అది నీ పాత్రేఅని చెప్పేవారట. ఆతర్వాత శభాష్‌రాముడు,మంచిమనసుకు మంచిరోజులు సినిమాల్లో యన్.టి.ఆర్ రమణమూర్తి నటించారు.**


అన్నయ్యకు ప్రోత్సాహం: శంకరాభరణంతో దేశ విదేశాల్లో గుర్తింపు తెచ్చుకున్న జే.వి.సోమయాజులు సినిమారంగం ప్రవేశంలోను రమణమూర్తి ప్రోత్సాహం వుంది. ఉద్యోగం చేస్తున్న అన్నయ్య సోమయాజులు మరో నాలుగు సంవత్సరాలకు పదవీవిరమణ పొందుతారనగా,మీరు సినిమాల్లోకి వెళ్ళాల్సిందేనని పట్టుబట్టి రాధాకృష్ణయ్యలో నటించేందుకు కారణమయ్యానని రమణమూర్తి స్వయంగా చెప్పేవారు. **వారు నాటకరంగంలో దశాబ్దాల సేవలకు గాను ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జే.వి.రమణమూర్తి జీవిత సాఫల్యపురస్కారాన్ని అందజేసింది.**

**చంద్రబాబు సంతాపం:** జే.విరమణమూర్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. రమణమూర్తి చలనచిత్రాలతోపాటు కన్యాశుల్కం వంటి నాటకాల్లో నటించి కళామతల్లికి ఎనలేని సేవ చేశారని నివాళులు అర్పించారు.ఆయన మృతి నాటక,సినీ రంగాలకు తీరని లోటుగా అభివర్ణించారు.

# అపూర్వ సహోదరులు

-శ్రీముళ్ళపూడి పాండురంగ సాయినాథ్
హైదరాబాద్

## (విద్యారణ్యుల మహాసమాధి జ్యేష్ఠ బహుళ త్రయోదశి సందర్భంగా)





శృంగేరి శారదా పీఠానికి విశేష ప్రాముఖ్యత వున్నది. ఇదే **పీఠాధిపత్యాన్ని ఇరువురు సోదరులు ఒకరి తరువాత ఒకరు అధీష్టించడం ఆ యిరువురూ తెలుగు వారే కావడం తెలుగు జాతికి నిండు గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. ఈ ఇరువురు సోదరులే కాదు. వీరికొక సోదరుడు కూడా వున్నాడు. ఆముగ్గురు సోదరులు అపూర్వ సోదరులు.**

ఈ ముగ్గురు సోదరులు ఓరుగల్లులోని మాయణ,శ్రీమతుల పుత్రులు. మాధవ,సాయన, భోగనాధుల వారు. భోగనాధులకు ఆధ్యాత్మిక తాపం ఎక్కువ. ఇల్లు విడిచి శృంగేరి పీఠాధిపతులైన విద్యాశంకరుల పాదాలనాశ్రయించారు. సద్గురువులు ఆతని ఆధ్యాత్మిక చింతనను గుర్తించి,చేరదీసి,భిక్షనిచ్చి తన తరువాతి పీఠాధిపతిగా ప్రకటించారు. ఇల్లు విడిచిన తమ్ముని వెతుక్కుంటూ శృంగేరి చేరిన మాధువుల జ్ఞాన తృష్ణను గుర్తించిన విద్యాశంకరులు మాధవునకు దీక్షనిచ్చి విద్యారణ్యులను నామమిచ్చారు.

తమ్ముడు పెద్దస్వామి అయ్యాడు. అన్న చిన్న స్వామి అయ్యాడు. ఆ చిన్న స్వామి శృంగేరి పీఠాధిపతిపత్యమునకు ముఖ్యంకాదు.

పతనమైన హిందూ ధర్మాన్ని హిందూరాజ్యాన్ని తిరిగి పునరుద్ధరించారు విద్యారణ్యులవారు.

గతంలో తన గురుకులం ముగిసినపుడు గురువైన శంకరాచార్యులు ప్రస్తుతం దేశంలో వైదిక మతం క్షీణిస్తున్నదని,ధర్మం అడుగంటిపోతుందని,స్వదేశపాలనకు మధ్య అనైక్యమతం ఎక్కువవుతుందన్నదని,దేశాన్ని రక్షింపుడని శ్రీశంకరానందులు మాధవుడ్ని కోరారు. **"నీవు మేథావివి కాబట్టి సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోమని"** శిష్యుడికి ఆదేశించారు. గురుమాటలకు మాధవులు ప్రభావితుడయ్యాడు. దేశరక్షణకు సైన్యం,కోటలు కావాలి. అందుకు ధనం అవసరం. ఆయన భువనేశ్వరీదేవిని ప్రార్థించారు. దేవీ! మాధవా! అని (విద్యారణ్య) నీకు ఈ జన్మలో ధనసంపత్తులు కలిగే అవకాశం లేదు. నేను నిన్ను కటాక్షించినా నీకు ఉప యోగపడదు అన్నది.తల్లీ ధనాన్ని కోరినది నాకోసం కాదు. దేశ క్షేమం కోసమే.ఈ జన్మలో అవకాశం లేదంటే ఇపుడే సన్యాసం స్వీకరించి పునర్జన్మ ఎత్తుతాను. అపుడు నాకు ధనం కటాక్షించడంలో ప్రతిబంధకం ఉండదుకదా! అని అన్నాడు. అప్పటికప్పుడు జంధ్యం వదిలి సన్యాసి అయ్యాడు. అతని కార్యదీక్షకు తల్లి మెచ్చుకొని **"నీ కార్య నిర్వహణకు ధనం కావలసివచ్చినపుడు నన్ను స్మరించు. నీ అవసరం తీర్చగలను అన్నది.**

మాధవుడు అనంతరం శృంగేరి పీఠానికి వెళ్ళడం విద్యాశంకరులు ఆయనకు దీక్ష ఇచ్చి విద్యారణ్యులుగా చేయడం హరిహరబుక్కరాయల సామర్థ్యాన్ని గుర్తించడం,శృంగేరి సునకాన్ని తరిమిన స్థలమహత్యం గ్రహించి అక్కడనే విజయనగర సామ్రాజ్యాన్ని 1336 ఏప్రిల్ 18వతేదీన నెలకొల్పించడం వంటివి చారిత్రక అంశాలే. అయితే ఆ విజయనగర సామ్రాజ్యం 200యేళ్ళు జీవించింది. కానీ విద్యారణ్యులు వెయ్యి సంవత్సరాలు వుంటుందని అనుకున్నారు. స్వామి దేవాలయం నుండి శంఖం ఊది సమయాన్ని సూచిస్తాను,వెంటనే శంకుస్థాపన చేయండి అన్నారు.

విద్యారణ్యులు ముహూర్తం నిర్ణయం చేసి శంఖద్వాణం చేయడానికి కొద్ది నిముషాలముందే ఆ పట్టణంలోని బిచ్చగాడు యధాలాపంగా తన శంఖాన్ని ఊదాడు. ఆలయంలో వున్న విద్యారణ్యులు శంకుస్థాపన స్థలంలోవున్న హరిహరులు విన్నారు.అది తన శంఖారావం కాదని తెల్పేందుకు విద్యారణ్యులకు వ్యవధి లేదు. ఆ శంఖారావమే విద్యారణ్యుల సూచన అని శంకుస్థాపన చేశారు.విధి బలీయం-అని గ్రహించారు విద్యారణ్యులు. ఆ సమయంలో వైదీక రక్షణకు,సామాన్యునికి అండగా నిలిచారు. భవిష్యత్తులో వారి మార్గాన్ని శ్రీరామదాస,శివాజీలు పయనించారు.విద్యారణ్యులు బృహదారణ్యవార్తిక సారం,జీవన్ముక్తి వివవేకం వంటి అనేక రచనలు చేశారు. శంరకానంతర అద్వైత వాంగ్మయంలో వారి పంచ దశ సాటిలేనిది. ఇది సమగ్రమయిన,ప్రామాణికమైన గ్రంథం.జిజ్ఞాసులకు ఉపదేశ గ్రంథం.

వీరే కాదు వీరి సోదరుల కృషి సాటిలేనిది. విద్యారణ్యుల ప్రేరణచే సామాన్యులు కూడా వేదాలకు వ్యాఖ్యాలు చెప్పుట,వేదం చదవాలంటే సామాన్యుని వ్యాఖ్యాలే లేకుండా జరుగదు.పంచదశ జీవన్ముక్తి వివేకం లేకుండా అద్వైతమే లేదు.మరోసోదరుడైన భారతీతీర్థులవారు 47సంవత్సరములు అద్వైత సిద్ధాంత స్థాపనకు తీవ్ర కృషిచేశారు. విద్యారణ్యులు మహాసామ్రాజ్యనిర్మాతలే కాదు.మహా గురువు కూడా. రాజ్యాంగస్థాపనతోపాటు సంగీత సాహిత్యాన్ని సమంగా పోషించిన మహనీయులు. ఒక్కమాటలో చెపాపలంటే ఒక వేదవ్యాసుడు,ఒక శంకరాచార్యులు.ఒక చాణిక్యుడు,ఒక చంద్రగుప్తుడు. నలుగురి అంశలు ఒక్కటైతే ఈ విద్యారణ్యులు.

*"అపరం శంకరాచార్యం-పరమహంస పరివ్రాజకాచార్య-*
*మాచార్య మార్మణీ విద్యారణ్యం-*
*యతీంద్ర మాసార్య భక్త్యా సాష్టాంగ మభ్య వందిష్ట"*



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*గత సంచిక తరువాయి . ..*

**ప్రశ్న: మేము దీర్ఘకాలం యాత్రలకు వెళ్ళాలి. అపుడు ఇంటిలోని దేవతా విగ్రహాల స్థితి ఏమిటి?**

***జవాబు:*** దేవతార్చన,దేవతా యంత్రాలు,దేవతా విగ్రహాలు నిత్యం ధూపదీప నైవేధ్యాలతో అర్చించిన కొలది అవి శక్తివంతమౌతాయి. అయితే సాంసారిక జీవనంలో వున్నవారు గృహస్థ ధర్మం ఆచరించే సందర్భంలో భాగంగా బంధువుల ఇళ్ళకు శుభాసుభనిమిత్తంగా ప్రయాణం చేయవలసి రావడం,తీర్థయాత్రలు చేయవలసి రావడం జరుగుతూ వుంటుంది. ఇటువంటి సందర్భంలో దేవతా విగ్రహాలు, దేవతా యంత్రాలను,దేవతార్చనలను బియ్యం డబ్బాలో పెట్టి మూత వేసి,తిరిగి వచ్చిన తర్వాత వాటికి సంప్రోక్షణ చేసి,ప్రాణ ప్రతిష్ఠ చేసి యధావిధిగా నిత్యం ధూపదీప నైవేధ్యాలతో నిత్యం అర్చించు కోవచ్చును. ఇది పెద్దలు ఏర్పరిచిన ఆచారం.ప్రయాణాలకు వెళ్ళే టప్పుడు దేవతార్చన,దేవతా విగ్రహాలు,దేవతాయంత్రాలను వుంచిన బియ్యంతో వంటచేసి దేవతానివేదన చేయుట ఆచారముగా వున్నది.

**ప్రశ్న: జీర్ణమయిన దేవతా పటములను,ఫోటోఫ్రేములు,దేవతా విగ్రహములను ఏమి చేయాలి?**

***జవాబు:*** జీర్ణమైన పటములు,విగ్రహముల వంటి వాటిని పూజలో వుంచకూడదు. రంగులు వెలిసిపోయిన పటములు మరియు విరిగిపోయిన విగ్రహములు పూజలో వుంచరాదు.అటువంటి వాటిని జీవనదిలో కలిపివేయుట లేదా దేవాలయములలో ఇచ్చివేయుట చేయవలెను.

**ప్రశ్న: ప్రయాణమునకు ముహూర్తము కుదరక పోయినచో ఏమి చేయవలెను?**

***జవాబు:*** రోజు వారి ప్రయాణములు ఉద్యోగరీత్యా ప్రయాణములు ప్రమాద స్థలములకు వెళ్ళవలసి వచ్చినపుడు ముహూర్తాల కోసం వెతక నవసరంలేదు. అంతేకాకుండా ప్రభుత్వ విషయంగా,ఆరోగ్య విషయంగా,వృత్తి విషయాలలోనూ ప్రయాణమునకు ముహూర్తములు వెతక వలసిన అవసరం లేదు. అంతేకాకుండా కేవలం వర్జం, దుర్ముహూర్తం వంటివి చూచి,అవి లేని సమయంలో ప్రయాణాలు చేయవచ్చును. ప్రయాణమునకు ముందు భగవన్నామస్మరణ,మంచి శకునములు,భగవత్ దర్శనంతో ముహూర్త దోషాలు పోతాయి. ప్రయాణము రోజున తిథి, వార, నక్షత్రములు కుదరకపోతే, అత్యవసరంగా ప్రయాణాలు చేయవలసి వస్తే **"హనుమానంజనా సూను:,వాయుపుత్రో మహాబలహ:,రామేష్ఠ: ఫల్గుణశక:పింగాక్షో మిత విక్రమ:,ఉదధి క్రమణశైవ సీతా శోక వినాశక:,లక్ష్మణ ప్రాణదాతాచ దశగ్రీవశ్య దర్పహ:** పారాయణ చేసుకుంటూ ప్రయాణం చేయండి.సుఖ ప్రయాణ జరుగుతుంది. గర్భవతుల విషయంలో ఆషాఢ,బాధ్రపద,మౌఢ్య కర్తరి దోషాలు ప్రయాణానికి చూడనవసరం లేదు.

**ప్రశ్న: వాస్తు మానవ జీవితంపై ఏ ప్రభావం చూపుతుంది?**

***జవాబు:*** స్థానబలం లేనిదే మనంచేయు ఫలితాలు విజయవంతం అవడం శ్రమ యుక్తమవుతుంది. అయితే జాతకరీత్యావున్న ఫలితాలు వాస్తుకానీ, మరొకటి కానీ మార్చలేదు. వివాహం, సంతానం,మరణం,పితృమరణం,మాతృ మరణం వంటి వాటి యొక్క సమయములు పొరపాటున కూడా మార్చలేదు. వాటిని పొందే విషయంలో సుఖము,దు:ఖము కలుగజేయు అంశాలలో వాస్తు ప్రభావం వుంటుంది. తన దశ బాగావుంటే తేలికగా మనము అనుభవించడానికి వాస్తు తోడ్పాటు అవుతుంది. దశ బాగాలేకపోతే వాస్తు ఏమీ చేయలేదు. దశ బాగా లేకపోతే మంచి వాస్తు ప్రభావం రక్షణ పొందవచ్చు. కానీ యోగం మారదు. ఒక ఉదాహరణ చూద్దాం. ప్రతి మనిషికి పుట్టగానే జాతక ప్రభావంగా ఏ ఉద్యోగం చేస్తారు,ఎపుడు చేస్తారు అనేవి నిర్ణయింపబడి వుంటాయి. అయితే బాగా వాస్తు బాగాలేని ఇంట వుండడం ప్రభావంగా ఆ ఉద్యోగం వచ్చే రోజుకంటే ఎక్కువకాలం ముందుగా ప్రయత్నాలు ప్రారంభించి,చాలా ప్రయత్నాలు చేసి,చివరకు ఆ జాతకరీత్యా వ్రాసియున్న రోజున అదే ఉద్యోగం అందుకుంటారు. ఈలోగా చాలా మానసికశ్రమ,శారీరక శ్రమ చేస్తారు. దీనికి కారణం వాస్తు బాగా లేకపోవడం. అదే మంచి వాస్తువున్న ఇంట నివాసం వుంటే మనకు విజయం చేకూరే రోజుకు దగ్గరలో ప్రయత్నాలు ప్రారంభించడం ప్రశాంతంగా ప్రయత్నించడం చాలా శాంతంగా అదే ఉద్యోగం పొందడం జరుగుతుంది. వాస్తు బాగా వున్నా, లేకున్నా జాతకరీత్యా ఉన్న రోజు అదే ఉద్యోగం పొందడం జరుగుతుంది. వాస్తు జాతక యోగాలను మార్చలేదు. జాతక యోగం మార్పుచేయుట దైవానికే సాధ్యం. అందుకే దైవారాధన చేయండి. అర్చన చేయండి. ఒక ఉదాహరణ చెబుతాను. ఎవరైనా ఒకరికి అక్టోబరు 10న పెళ్ళి అని వ్రాసి వుంటే వారు వాస్తుప్రకారం ఉన్న ఇంట్లో అయినా వాస్తు ప్రకారం లేని ఇంట్లో అయినా నివాస ప్రభావం పెళ్ళి తేదీని మార్చవు. వాస్తుప్రకారం వున్న ఇంట్లో వుంటే అతి తక్కువ సంబంధాలు చూసి,మానసిక శ్రమ లేకుండా పెళ్ళి చేసుకుంటారు.వాస్తు తేడావున్న ఇంట్లో వుంటే ఎక్కువ సంబంధాలు చూసి,పెళ్ళి కాదేమో అనే భయం పొంది, ఎన్నో శాంతులు చేయించుకుని చివరకు 2018 అక్టోబరు 10న పెళ్ళి చేసుకుంటారు. వాస్తు జాతకం లోని ఈవెంట్ టయంను మార్చ లేదు. **మరొక ఉదాహరణ:** వాస్తు ప్రకారం ఇల్లు

**మిగతా ప్రక్కపేజీలో . . .**

22వ పేజీ తరువాయి భాగంలో . . .

కట్టుకున్నామని ఆయుర్ధాయం పెరగదు. వాస్తు ప్రకారం ఇల్లులేదని ఆయుర్ధాయం తరగదు.

**ప్రశ్న: శ్రీమంతం చేసి,ఆడపిల్లను పురిటికి అత్తగారింటి నుండి పుట్టింటికి పంపడం శాస్త్రమా? ఆచారమా?**

**జవాబు:** ఆచారమే. దీనిని పూర్తి యెక్కువ చర్చకు కూడా ఇవ్వనవసరం లేదు. అయితే గర్భిణీస్త్రీ **"షాణ్మాస దూర్ధ్వం'** ఆరునెలలు నిండినది మొదలు ఆమె ఎంత ప్రశాంతంగా ఆనందంగా వుంటే అంత చక్కటి సంతానం కలుగుతుంది అని పెద్దల వాదన. ఆయుర్వేదం కూడా ఇదే తెలుపుతుంది. అంతేకాక ఆరు మాసాలకు గర్భస్థ శిశువుకు రూపం ఏర్పడు తుంది. పురాణములు,శాస్త్రాలు, వైద్యశాస్త్రం ప్రకారం గర్భిణీ స్త్రీయొక్క నడవడి దృష్ట్యా ఆమె యొక్క ప్రశాంతత,లేదా అశాంతిని దృష్టిలో వుంచుకొని అత్తగారింటి కంటే పుట్టింటిలో యొక్కవ ప్రశాంతం వుండే అవకాశం వుంటుంది అనే దృష్టిలో పుట్టింటికి పంపుతారు. ఆచారం.అంయితే వివాహానంతరం ప్రతిపనీ అత్తగారింటిలోనే జరగాలి. ఇది వైదిక సాంప్రదాయం మరియు శాస్త్రము. మిగతా వచ్చే సంచికలో . .

### ఈ క్రింది శ్లోకం ప్రతిపదార్థం- తాత్పర్యం తెలుసుకుందాం!

**సర్వమంగళమాంగళ్యే శివే సర్వార్థసాధికే**
**శరణ్యే త్రయంబకే దేవీ నారాయణీ నమస్తుతే!!**

**ప్రతిపదార్థం:** సర్వమంగళమాంగళ్యే=శుభకరమైన వాటన్నంట శుభకరమైనది. మంగళకరమైనది. (సర్వమంగళనామం చేత మంగళ స్వరూపురాలైనది),శివే= శివ సతియైన శక్తి లేదా పార్వతి.సర్వా= అన్నీ,అర్థ= అర్థములను(ధర్మ+అర్థ+కామ+మోక్ష అను చతుర్విధ పురుషార్థములు),సాధికే=సాధించినది. శరణ్యే=శరణము,(ఆశ్రయం కల్పించేది),త్రయంబకి= స్త్రీ+అంబకి=మూడు కన్నులవాని దేవేరి అనగా పార్వతి అని,దేవీ=దేవి,దేవత,నారాయణీ=పార్వతి,తే=నీకు,నమ:= నమస్కారము,ప్రమాణము, అస్తు=అగుగాక, **తాత్పర్యం:** మంగళకరమైన వాటన్నిటిలోనూ,అతి మంగళకరమై సర్వమంగళ నామధేయురాలవై,అన్ని అర్థములను సాధించి, శరణుజొచ్చినవారికి ఆశ్రయమిచ్చే ముక్కోటి దేవర అయిన శివుని అర్ధాంగి అయిన ఓ పార్వతి,ఓ దుర్గాదేవీ,ఓ నారాయణీ నీకు నమస్కరిస్తున్నాను.



**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యవర్గం ఇటీవల విజయవాడలో సమావేశం జరిపిన దృశ్యం.సొసైటి సి.ఇ.ఓ.జయంత్, కార్పొరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు,యం.డి.చెంగవెల్లి వెంకట్ తదితర సభ్యులు హాజరయ్యారు.**

### కోటశంకరశర్మపై వస్తున్న విమర్శాశ్రాల్లో ఇది ఒకటి-



# బ్రాహ్మణ ద్రోహి

**కోట శంకర శర్మపై ఏబీబీఎఫ్ ఫైర్**

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) ఆలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్ సలహాదారునిగా చెప్పుకుంటూ కోట శంకర శర్మ బ్రాహ్మణ సంఘాలను మోసం చేయడంపై ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ (ఏబీబీఎఫ్) యువజన విభాగం జాతీయ అధ్యక్షుడు కిరిపురపు శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌ను కూడా బ్లాక్ మెయిల్ చేస్తూ బ్రాహ్మణులకు ద్రోహం చేస్తున్నాడని విమర్శించారు. విజయవాడ సత్యనారాయణపురంలోని శ్రీశృంగేరీ శారదా పాదుక క్షేత్రంలో ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, విజయవాడ బ్రాహ్మణ సేవా సంఘాలు సంయుక్తంగా శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశాయి. ఈ సమావేశంలో కిరిపురపు శ్రీధర్ మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్ తన అదుపులో ఉండాలనే చెడు ఆలోచనతో కార్పొరేషన్‌పై నిందలు వేస్తూ, ఈ నెల 18నుంచి ఆమరణ దీక్ష పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. కోట శంకరశర్మ తన స్వార్థం కోసం రాష్ట్ర, జాతీయ బ్రాహ్మణ సంఘాలను రోడ్డుకు ఈడ్చారని విమర్శించారు. రాష్ట్ర బ్రాహ్మణ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు మత్తుపల్లి శివకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణ కులానికి పట్టిన చెదపురుగు కోట శంకరశర్మ అని విమర్శించారు. బ్రాహ్మణ ఫెడరేషన్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న కాలంలో సంఘం డబ్బులు దుర్వినియోగం చేసి, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం వల్లే ఆయనతో పాటు ఏడుగురిని సంఘం నుంచి బహిష్కరించారన్నారు. జాతీయ సంఘానికి గౌరవ సలహాదారు పదవే లేదని, ఆ పదవిని ఆయన సృష్టించుకున్నారని విమర్శించారు. కార్పొరేషన్ ఎండీ చెంగవల్లి వెంకట్‌ను, ఛైర్మన్ ఐవైఆర్ కృష్ణారావును బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా కోట శంకరశర్మ తన పద్ధతి మార్చుకోకుంటే ఆయన నిజస్వరూపాన్ని బయటపెడతామని హెచ్చరించారు.

ఆంధ్రజ్యోతి Sat, 18 June 2016
epaper.andhrajyothy.com/c/11076706

## బాబ్రిమసీదు తవ్వకాలలో హిందూ దేవాలయం

– చరిత్రకారులు వెల్లడి.

**బాబ్రీ మసీదుస్థలంలో తవ్వకాలు జరిపినప్పుడు హిందూ దేవాలయానికి చెందిన స్తంభాలు బైటపడ్డాయని ముహమ్మద్ చెప్పారు.** మొత్తం 14 స్తంభాలు బైటపడ్డాయని అన్నింటిమీదా 11,12 వ శతాబ్దం నాటి హిందూ ఆలయాల్లోని స్తంభాలపై ఉన్న చిత్రాలు చెక్కి ఉన్నాయని ఆయన తెలిపారు. మసీదును హిందూ ఆలయం శిథిలాలపై నిర్మించారనేది సుస్పష్టమవుతున్నదని ఆయన తెలిపారు. ఈ విషయమై తాను అనేక పత్రికలకు వ్యాసాలు రాసి పంపానని, కేవలం ఒక్క పత్రికే తన వ్యాసాన్ని ప్రచురించిందని ఆయన చెప్పారు. వామపక్ష భావజాల చరిత్రకారులు అలహాబాద్ హైకోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. కుతుబ్ మినార్, తాజ్‌మహల్ కూడా హిందూ దేవాలయాలపైనే నిర్మించారని ఆయన చెప్పారు. మహమ్మద్ 2012లో పదవీ విరమణ చేసిన తరువాత ఆగాఖాన్ ట్రస్టు ప్రాజెక్టులో పని చేస్తున్నారు.

# సీతమ్మ పూర్వీకులు:

**ని**మి సీతాదేవి వంశ మూల పురుషుడు. ఈయన కొడుకు నిధి. నిధి కుమారుడు జనకుడు. ఈ వంశమునందే కీర్తిరాతుడు,మహారోముడు ప్రభవించాడు.మహారోమునికి స్వర్ణరోముడు, స్వర్ణరోమునికి హ్రస్వరోముడు,హ్రస్వరోముని సంతానం జనకుడు. జనకుని అసలు పేరు శిరధ్వజుడు. జనకుని తమ్ముడు శుసిధ్వజుడు. హ్రస్వరోముడు జనకునికి పట్టాభిషేకం చేసి అడవులకు వెళ్ళిపోయాడు. జనకునికి సీతమ్మ.వారితోపాటు ఊర్మిళ కూడా వుంది. జనకుని తమ్ముడు కుశధ్వజునికి మాండవి,కృతకీర్తి అను కుమార్తెలు వున్నారు.

**సీతమ్మ పుట్టిల్లు.:-** జనక్ పూరినే జనక్ పూర్‌థామ్ అని పిలుస్తారు. ఖట్మాండుకు నైరుతి దిశగా 123 కిలోమీటర్ల దూరంలో ఈ పట్టణం వుంది. ఈ పట్టణాన్ని సీతమ్మ జన్మస్థలంగా విశ్వశిస్తారు. ఇందుకు సంబంధించిన స్థలపురాణం రామాయణంలో వుంది. జనకుడు విదేహరాజ్యాన్ని (ప్రస్తుత నేపాల్ అందులోని భాగమే) పాలిస్తున్నప్పుడు సీతమ్మవారు అక్కడ ఎలా దొరికిందో అందరికీ తెలసిన విషయమే. అక్కడే సీతమ్మకు,శ్రీరామునికి వివాహం చేశారు. నాటినుండి జనక్‌పూర్ ప్రసిద్ధ పుణ్య
క్షేత్రంగా భాసిల్లుతుంది.

**సీతమ్మ తనువు చాలించిన ప్రాంతం:-** సీతమ్మ తల్లి అవతారం చాలించినపుడు తన మాతృమూర్తి అయిన భూమాతలో ఐక్యమైందన్న విషయం అందరికీ తెలుసిందే కదా. కానీ ఈ ప్రదేశం ఎక్కడ వుంది?

ఆ పవిత్రస్థలం అలహాబాద్,వారణాశిలను కలిపే రెండవ జాతీయ రహదారికి నాలుగు కిలోమీటర్ల దూరంలో వుంటుంది. రెండవ జాతీయ రహదారి పై ఉన్న జంగిఘంజ్ నుండి 14కిలోమీటర్లు ప్రయాణం చేసి అక్కడికి చేరుకోవచ్చు. ఆ ప్రదేశాన్ని సీత సమాహిత్ స్థల్ అని సీత మారి అని పిలుస్తారు.సమసానది పరిసరాలతో ప్రశాంత వాతావరణంలో 90వ దశకంలో నిర్మించిన అందమైన స్మారక కట్టడం వుంది. ఈ స్మారక కట్టడం నిర్మాణం జరగక ముందు ఇక్కడ అమ్మవారి జుట్టుని తలపించేటట్టుగా కేశవాటిక వుండేదని అక్కడివారు చెబుతారు.అక్కడ మొలచిన గడ్డిని పశు వులు తినేవి కాదట. స్మారకం నిర్మించినపుడు మిగతా కేశవాటికను పాడుచేయకుండా అలాగే వుంచారు. ఆప్రదేశానికి సమీపంలోనే వాల్మీకి ఆశ్రమమం ఉన్నది. ప్రక్కనే లవకుశలను జన్మనిచ్చిన స్థలమైన సీత వట వృక్షం కూడా వుంటుంది. ఇక స్మారకం అది రెండు అంతస్థుల నిర్మాణం.పై అంతస్థులో అద్దాల మండపంలో అమ్మవారి పాలరాతి విగ్రహం.క్రింద భాగంలో జీవకళ ఉట్టిపడేవిధంగా భూమిలోకి చేరుకుంటుంన్నట్లుగా అమ్మవారి ప్రతిమ ఎంతవారికైనా బాధ కలిగించే విధంగా వుంటుంది. ఇక్కడ సీమ్మతోపాటు శివుని విగ్రహం,20అడుగుల కృత్రిమ రాతిపై నిర్మించిన 108 అడుగుల హనుమంతుడు కూడా వున్నాడు. ఈ రాతి నిర్మాణం క్రింది గుహలో చిన్న హనుమాన్ దేవాలయం వుంటుంది.

# మళ్ళీ కన్యాశుల్కం వచ్చే పరిస్థితులపై సర్వత్రా ఆందోళన!

## For unwed Brahmin priests, it's back to paying kanyasulkam

KAMALAPATHI RAO H. I DC
HYDERABAD, JUNE 11

Kanyasulkam, the tradition of offering money to a bride's family at the time of marriage has returned among Brahmin priests, along with Swayamvaram, allowing a girl to choose her husband among several prospective men.

In the Brahmin community, men, especially priests, are not finding suitable matches. To find girls for priests, the Brahmin Bhavan has started an incentive campaign along the lines of Kanyasulkam.

Brahmin Bhavan founder president K.N. Giri Prasad Sarma said most Brahmin girls these days were highly educated and were not willing to accept a priest as husband.

"Lakhs of priests in Andhra Pradesh and Telangana state can't get married. Priests including archakas and Veda pundits are facing this problem and it has become a threat to the profession among future generations," he said.

"After several surveys and queries to Brahmin girls, we have sorted out what a Brahmin bride actually wants. The girls are demanding protection, financial stability, care of their parents after marriage and better education for their children," he added.

"We have decided to launch a massive campaign on the incentives to brides who are willing to marry a priest. We will gift a fixed deposit of ₹2 lakh to the parents of the bride. Besides, we give an assurance to the brides there will be no clashes in future in their family life. If parents of the brides are dependents, we will provide shelter to them with three meals for their lifetime. If the groom loses his job as an *archaka*, we will provide the same job with a better salary. We will take responsibility of functions like *Srimantham, Barasala* and *Upanayanam* of their children," he said.

Mr Sarma added, "Seven Brahmin girls from the two states have responded positively. Among them, five are from Hyderabad, one from Draksharamam and another from Vijayawada in Andhra Pradesh. We have started the campaign just a week back and have got a good response. As *muhurthas* will be available in August, we are expecting more response from Brahmin girls across the two Telugu states. The concept is similar to Kanyasulkam, but it is an incentive from Brahmin Bhavan. The selected brides will choose their husbands through a Swayamvaram, which is scheduled in August."



Note: Picture used for representational purposes

**An organisation is holding out sops for Brahmin women to marry priests**

₹2 lakh fixed deposit for bride's parents
- Lifetime maintenance of bride's parents.
- Financial support for Srimantham, Barasala, Upanayanam and other family events.
- Assurance that the marriage will be trouble-free.
- Job guarantee if the bridegroom loses his job as a priest in the future.

**FACTS AND FIGURES**
- **5 lakh** Priests in TS
- **8,000** Priests picked by state endowment department
- **40,000** non-Brahmin priests in temples
- Salary of a priest working with the endowment department: **₹3,000** to **₹6,000**
- Ratio of Brahmin girls and boys: 1:3

భారత దేశంలో పురోహితులకు,అర్చకులకు, క్యాటరింగ్ చేసేవారికి తమ ఆడపిల్లలను ఇచ్చేందుకు ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో 10వేల మందికి పైగా వరులు వివాహం కోసం ఎదురు చూస్తున్నారు. వివాహ పరిచయవేదికలకు ఈ కేటగిరి వాళ్ళు అసలు హాజరు కావడం లేదు.ఇపుడు వారు ఆడపిల్ల దొరికితేచాలు ఎదురుకట్నం ఇచ్చి చేసుకునేందుకు వెనుకాడడంలేదు.

వేదపండితుడైన వరులకు కూడా వివాహం కావడం లేదు. ఎదరు కట్నంతోపాటు అమ్మాయి తల్లిదండ్రులకు రూ.2లక్షల ఫిక్సిడ్ డిపాజిట్ లేదా వారి జీవితాంత పోషణ,అమ్మాయికి జరగాల్సిన సీమంతం,బారసాల ఖర్చులు కూడా అబ్బాయి తరుపువారే భరించాలి.

ఇలా వరులను బెంబేలెత్తిస్తున్న వధువుల తల్లితండ్రుల పరిస్థితి ఏర్పడింది. ఇది వేశవ్యాప్తంగా వున్న బ్రాహ్మణులను ఆందోళన పరుస్తున్నది.


**హోమియోపతి అడ్మిషన్ల కొరకు**
**సంప్రదించండి! (బి.హె.యం.యస్)**
**సెల్: 08197887188./ 9966250595.**


**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను వినియోగించుకొని తలెత్తుకు జీవించండి!**
**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి!!**

### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ చందా నెంబరు...మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలుపుతూ మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాఫీ పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. ***పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స పంపండి.***

ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్థన. -సంపాదకులు



ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు,పలు ఆధ్యాత్మిక టి.వి.ఛానల్స్‌లో వివిధ కార్యక్రమములు నిర్వహించే బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రిగారు మన "యజ్ఞోపవీతం"లో పాఠకులు అడిగే ధర్మసందేహాలకు సమాధానాలు ఇస్తున్నారు.కావున పాఠకులు తమ సందేహాలు పంపవచ్చు. వాటికి సమాధానాలు ప్రతినెలా ప్రచురిస్తాం.

### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:..........................................................

ఊరు:..........................................................

మీప్రశ్న:..........................................................

..........................................................

..........................................................

పంపినవారి సంతకము.

# బ్రాహ్మణ కార్పోరేషన్‌పై కే.సి.ఆర్.కసరత్తు

హైదరాబాద్: తెలంగాణా బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతుంది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఈ అంశముపై సంబంధిత నిపుణులతో చర్చలు జరుపుతున్నారని తెలిసింది. కార్పరేషన్ ఏర్పాటు చేయడం,నియమావళిని రూపొందించడం, సమర్ధవంతంగా నిర్వహించడం తదితర అంశాలపై కే.సి.ఆర్ శ్రద్ధ తీసుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. ఒక పర్యాయం కార్పొరేషన్ పనిచేయడం ప్రారంభమయిన తరువాత అది రాష్ట్రవ్యాప్తంగా వున్న బ్రాహ్మణులకు ఉపయోగపడేవిధంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని తెలిసింది. అందుకోసం ఆంధ్రరాష్ట్రంలో నడుస్తున్న బ్రాహ్మణ కార్పోరేషన్ పనితీరును పరిగణలోకి తీసుకుంటున్నారు ఆగమశాస్త్ర నిపుణులు. రాజకీయాల్లో వున్న బ్రాహ్మణులు,పత్రికారంగంలో వున్న బ్రాహ్మణులతో చర్చలు జరుపుతున్నారు.

బ్రాహ్మణ సంక్షేమ నిధికి 2016-17సం॥కి తెలంగాణా బడ్జెలో రూ.100కోట్లు కేటాయించిన విషయం ఈ సందర్భంగా గమనార్హం. కే.సి.ఆర్ తన ఫాంహౌస్‌లో ఇటీవల నిర్వహించిన చండీయాగం సందర్భంగా బ్రాహ్మణుల సంక్షేమంపై దృష్టి కేంద్రీకరించారని,పేదలైన బ్రాహ్మణులకు కూడా రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపు చేస్తానని హామీ ఇచ్చారు. బ్రాహ్మణుల్లో పేద విద్యార్థుల చదువు కోసం,పేద అమ్మాయిల వివాహం,నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ,వికలాంగులు,వృద్ధులు,వితంతువులు తదితరులు ఎవరైనా వుంటే వారి ఉపాధికి ఏ విధంగా చేయూత ఇవ్వాలన్న అంశంపై కసరత్తు జరుగుతుంది.

ఈ అంశాన్ని పరిశీలించేందుకు ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ, రెవిన్యూకార్యదర్శి శివశంకరన్ తదితరులను ఒక నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీచేశారు. ఈ నివేదిక అందిన వెంటనే బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఈ సంవత్సరం కేటాయించిన నిధులను పూర్తిగా వినియోగించేలా చూడాలని ప్రయత్నిస్తున్నారు.

# పెళ్ళిలో ఖర్చు ఆడపెళ్ళివారే పెట్టాలా?

**పె**ళ్ళిలో ఖర్చు ఆడపిల్ల తండ్రి ఎందుకు పెట్టుకుంటారో అంటే ఎవరైనా సరే ఒక దానం నిర్వహించాలి అనుకుంటే వారే ఆ దానానికి వేదికను ఏర్పాటు చేయాలి. ఈయన కన్యాదానం చేస్తున్నాడు కాబట్టి వేదిక ఆయనది. కనుక ఆవేదికపై అధికారం ఆయనది. శాస్త్రం అలాగే చెబుతుంది.

ఆయన దానం ఇస్తే పుచ్చుకోవడానికి వచ్చినవాళ్ళు (మగపెళ్ళివాడు,అతని తల్లిదండ్రులు) మీకు ఎంత కొడుకే పుట్టినా, వాడు ఎంత వంశోద్ధారకుడే అయినా వంశాన్ని ఉద్ధరించి నిలబెట్టడానికి వాడు గర్భం దాల్చలేదు. ఇపుడు వాడు వంశోద్ధారకుడు అంటే వంశాన్ని ఉద్ధరించేవాడు అయ్యాడా? ఇలాంటి నిస్సహాయస్థితిలో వున్న కొడుకుకి ఆయన కుమార్తెనే దానం ఇవ్వడానికి సిద్ధపడ్డాడు. ఆ ఔదార్యాన్ని చూసి ముక్కున వ్రేలు వేసుకోవచ్చు.

కాబట్టి ఇపుడు దానం పుచ్చుకోవడానికి వచ్చిన వారికి అధికారం ఎక్కడిది? దానం ఇచ్చేవాడిమీద అరవడానికి, విసుక్కోవడానికి దానం ఇస్తున్నవాడిని ఇంకా ఇంకా కట్నాలు అవి ఇవీ అడుగవచ్చని ఎవరు చెప్పారు మీకు. దానం పుచ్చుకునేవానికి అది కావాలి,ఇది కావాలని లేదు. ఏ అశ్వమేథయాగం లాంటి మహాయాగాలలోనే తప్ప ఏది ఇస్తే దానిని కళ్ళకు కద్దుకుని పుచ్చుకోవడమే. నీ ఇంటికి లక్ష్మిని 20ఏళ్ళు ఎంతో జాగ్రత్తగా పెంచుకొని ఇస్తున్నారు.

సీతారాముల్లా ఉండండి. అని ఆశీర్వదించమే కాదు నిజంగా సీతారామ కళ్యాణ ఘట్టం చదివితే మగపెళ్ళివాళ్ళు ఎంత హద్దులలో వుండి ప్రవర్తించాలో తెలుస్తుంది. జనకమహారాజు దశరథమహారాజును అడుగుతారు నీకు మా కుమార్తెను నీ ఇంటి కోడలు చేసుకోవడం అంగీకారమేనా? అని దశరథమహారాజు అన్నారు. అయ్యా! ఇచ్చేవాడు వుంటేకదా! పుచ్చుకునేవారు వుండేది. అది తన కొడుకు రామచంద్రమూర్తి ఎంతటి పరాక్రమవంతుడో ఎంతటి గుణవంతుడో తెలిసినా కూడా,తన మర్యాదలో,తన హద్దులో తాను ఉన్నాడు. దాతతో మాట్లాడేటప్పుడు ఎన్నో యజ్ఞయాగాదులను జరిపించిన మహారాజు అంతటివాడు.

నిశ్చితార్థంలో . ..తాంబూలాల కార్యక్రమం అయిపోయిన తరువాత ఇరువురూ పెళ్ళివారు కూర్చొని సీతారామకళ్యాణ సర్గ చదవాలి. ఎంత అందంగా వుంటాయో ఆఇంట్లో పెళ్ళిళ్ళు. అసలు ఒక ఇంటి మర్యాద ఏంటి అనేది? వాళ్ళ ఇంట్లో పెళ్ళిరోజు తెలిసిపోతుంది. తన కూతురి పెళ్ళి వైభవంగా జరిపించాలని తెలియదా? ఎవరూ చెప్పక్కరల్లేదు. పెళ్ళి మాత్రం బాగా ఘనంగా జరిపించాలని,ఆ దాత తనకు ఉన్న దాంట్లో వేదికను ఏర్పాటుచేసి కన్యాదానం చేస్తారు. దానం పుచ్చుకోవడానికి వచ్చిన వాడిగా నీకు అధికారం వుండదు. దాతతో ఎలా ఏర్పాట్లు చేయడానికి చెప్పడానికి,కట్నాలు,ఎదురు కట్నాలు,పెళ్ళివాళ్ళ అరుపులు,కేకలు,అత్తవారి చీవాట్లు, ఆడపడుచుల దబాయింంపులు ఇలాంటివి సనాతన ధర్మానికి తెలియదు.

# స్ఫూర్తి

# నీటి వృధాను అరికట్టేందుకు కొత్తగా మోటార్ తయారు!



కడప: స్థానిక రాఘవేంద్ర కళ్యాణమండపం నందు జలయజ్ఞంలో మనవంతు కర్తవ్యం అవగాహనా సదస్సు సుస్వర ఎలక్ట్రానిక్స్ , బెంగుళూరు వారి సహకారంతో సి.రవిచంద్రమూర్తి ఏర్పాటు చేయడం జరిగింది. ప్రాణకోటికి నీరు ఆధారము. అటువంటి నీరు ప్రతి ఇంట,ప్రతిరోజూ బావులనుండి బోర్లనుండి మోటర్ద్వారా నీటిని ఓవర్హెడ్ ట్యాంకుకు పంప్ చేయడం జరుగుచున్నది. ట్యాంకు నిండిన తర్వాత వృధాగా పొర్లిపోవు నీటిని అరికడితే భూగర్భజలాలను పొదుపు చేసిన వారలమవుతాము. మోటర్ద్వారా అగు విద్యుత్తుకు కూడా అరికట్టిన వారమవుతామని ఈ పరికరాన్ని అతితక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులో వుండే విధంగా స్వయంకృషితో తయారుచేసారని రవిచంద్రమూర్తిని మెచ్చుకున్నారు.

ఓవర్హెడ్ ట్యాంకులో నీరు అయిపోయిన వెంటనే సగటు ఆటోమేటిక్ మోటర్ స్విచ్వేస్తుంది. ఒక వేళ బోరులో నీళ్ళు లేనిచో పంపు పనిచేయలేకున్నచో,పరికరం పసిగట్టి మోటర్ స్విచ్ ఆఫ్చేసి బజారు ద్వారా మనకు విషయాన్ని తెలుపుతుంది. ట్యాంకు నిండిన తర్వాత నీరు వృధాగా పొర్లిపోకుండా స్విచ్ ఆపుచేస్తుంది. మధ్యలో కరెంటు పోయినచో ఎటువంటి సమస్యలకు తావివ్వకుండా మోటర్ ఆఫ్ చేస్తుంది. ఈ జలయజ్ఞ కార్యక్రమానికి స్థానిక 31వ వార్డు కార్పోరేటర్ యం.యం.సురేష్,సత్కార్యసేవా సమాఖ్య వ్యవస్థాపకులు కైలాససాగర్,ఆర్.కోటేశ్వరరావు తదితర పురప్రముఖులు విచ్చేసి, నిర్వాహకులకు అభినందానలు తెలిపారు.

# బ్రాహ్మణులకు స్వయం సహాయక సంఘాలు

**బ్రాహ్మణ కార్పొరేషన్ వార్తలు**

బ్రాహ్మణకులం వారితో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేసి ఈ సంఘాలను బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా రుణ సదుపాయం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటికే



స్వయం సహాయక సంఘాల ఏర్పాటు కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని తెలుపుతూ, విజయనగరం జిల్లాలో కూడా ఈమేరకు చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ యం.యం.నాయక్తో కలిసి,డి.ఆర్.డి.ఏ, దేవాదాయశాఖల అధికారులతో బ్యాంకర్లతో సమావేశం జరిగింది. బ్రాహ్మణ కుటుంబాలవారితో ఏర్పాటుచేసే స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు నైపుణ్యాభివృద్ధికి శిక్షణ,మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. పట్టణంలోని ఫుల్బాగ్ కాలనీలో బ్రాహ్మణ కమ్యూనిటి హాలు నిర్మాణానికి 20సెంట్ల స్థలం మంజూరు చేశారని తెలిపారు. జిల్లాలోని మిగిలిన ప్రాంతాలలో కూడా కమ్యూనిటీ హాలు నిర్వహణ కోసం విజ్ఞాపనలు వచ్చాయని,వీటికి అవసరమైన స్థలాలను గుర్తించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. అవసరమైన స్థలాలు కేటాయిస్తే బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. కుల ఆదాయ ధృవీకర సర్టిఫికెట్ల జారీలో ఇబ్బందులు కలుగుతున్నట్లు కలెక్టర్కు తెలుపగా,తగిన చర్యలు తీసుకునేలా రెవిన్యూ అధికారులకు ఆదేశిస్తానని కలెక్టర్ నాయక్ తెలిపారు. ఈ ఏడాది నుంచి జిల్లా వార్షిక రుణ ప్రణాళికలో బ్రాహ్మణ సంక్షేమ కార్యక్రమాల నిధలను కూడా పొందు పరుస్తామని,బ్యాంకులవారీగా లక్ష్యాలను నెరవేరుస్తామని కలెక్టర్ తెలిపారు. మెగ్మాప్రాజెక్టు డైరెక్టర్ ప్రకాష్,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ పుష్పనాథం,లీడ్ బ్యాంకు మేనేజరు గురవయ్య పాల్గొన్నారు.

**యజ్ఞోపవీతం**

వివరాలకు: 9966250595.

మాసపత్రికకు ఓ తోటి బ్రాహ్మణుడిగా గర్వపడుతూ ముగ్గురు చందాదారులను చేర్పించండి!

మంచి పుస్తకాలు కేవలం తోడుగా వుండడమే కాదు,మనకు ఓదార్పు నిస్తాయి.కష్టాన్ని మర్చిపోయేలా చేస్తాయి.

# వధువు/వరునికి వివాహం జరుగుటకు . . .

**"వరునకు సంకల్పము :** (యాజమానస్య) (మమ)
వివాహ ప్రతిబంధకీ భూత సమస్త పాపక్షయ ద్వారా" ఇంద్రాను గ్రహేణ శీఘ్రమేవ. "అనుకూలవతీం" "సుగుణవతీం" "రూపవతించ" కన్యాయా: ఆగమన సిద్ధి ద్వారా వివాహ సిద్ధ్యర్థం "సుషుమసూక్త పారాయణమహంకరిష్యే౹౹
"వధువునకు సంకల్పము" : "యజమానాయా:" "గోత్రాయా:" "నామధేయాయా:" వివాహ ప్రతిబంధకీభూత సమస్త పాపక్షయద్వారా "ఇంద్రాను గ్రహేణ" "శీఘ్రమేవ" "అనుకూలవంతం" "సుగుణవన్తమ్" "విద్యావన్తమ్" "రూపవన్తంచ" "వరాగమనసిద్ధిద్వారా" "వివాహసిద్ధ్యర్థం" "సుషుమ సూక్తపారాయణ మహం కరిష్యే"

"వివాహ సమయమున తలంబరాలు పోసికొను సమయమున వధూవరుల దోసిలిలో తలంబరాలు బియ్యము పోసి అభిమంత్రించెడి సూక్తమే" "సుషుమసూక్తము"

(22) వాక్యములు గల మంత్రము

(1)మం౹౹ ప్రజాపతిస్త్రియాంయశ: (2)ముష్కయోరదధాత్సపం (3)కామస్య తృప్తిమానందం (4)తస్యాగ్నే భాజయేహమా (5)మోద: ప్రమోద ఆనంద: (6)ముష్కయోర్నిహితస్సప: (7)సృత్వేవకామస్య తృప్యాణి (8)దక్షిణానాం ప్రతి గ్రహే (9)మన సశ్చిత్త మాకూతిం (10)వాచ స్సత్యమశీ మహి౹ (11)పశూనాగ్ం రూపమనస్య (12)యశశ్రీః శ్రీయతాం మయి (13)యథాహమస్యాఅతృపగ్గ్ స్త్రీ యైపపుమాన్ (14)యథాస్త్రీతృప్యతి పుగింసి ప్రియే ప్రియా (15)ఏవం భగస్యతృప్యాణి (16)యజ్ఞస్యకామ్య: ప్రియ: (17)దదామీత్యగ్నిర్వదతి (18)తథేతి వాయురాహతత్ (19)హన్తేతిసత్యం చంద్రమా: (20)యశోయజ్ఞస్యదక్షిణాం౹

""వర:" "ప్రజామేకామ సుమృద్ధ్యతాం౹"
"వధూ: పశవోమేకామ స్పమృద్ధ్యతాం౹"
"వర:" యజ్ఞోమేకామ స్సమృద్ధ్యతాం౹
"వధూ వరౌ ప్రియోమేకామస్స మృద్ధ్యతాం౹"

పై మంత్రములను (27) వేలు జపమును జయించి, దశాంశతర్పణము శతాంశహోమము, సహస్రాంశము బ్రాహ్మణ సమారాధనయు జరిగించవలయును "తప్పక కార్యస్దిద్ధి కలుగును" ఎట్టి సందియము లేదు. పైన చెప్పిన విషయములన్నియు చేయించి ఫలితము పొందినవే అని మనవిచేయుచున్నాను.

## "పాప పరిహారము కొరకు"


**శ్లో౹౹ జన్మాంతర కృతం పాపం వ్యాధిరూపేణబాధతే౹**
**తచ్ఛాన్తి రౌషధై ర్దానై: జపహోమార్చనాదిభి:౹౹**

తా౹౹ పూర్వజన్మములో చేసిన పాపమే ఈజన్మలో వ్యాధి రూపములో బాధించును. వాటికి ఉపశాంతి కొరకై వైద్యముచేతను - దానములచేతను - జపములచేతను - హోమములు చేతను - అన్నదానము చేతను, శాంతిని పొందించుకొనవలయును. **(విష్ణు పురాణము)**

విద్యాభివృద్ధి కొరకు ఏం చేయాలి?



**"ఓం పురుషోత్తమ నమో నమ:" అని 108 సార్లు సరస్వతీ దేవి గురించి జపించాలి. అలా చేసిన వారికి వాక్ శుద్ధి తోపాటు జ్ఞాపకశక్తి పెరిగి విద్యాభివృద్ధి జరుగుతుంది.**



వ్యవహార సాఫల్యత కొరకు ఈ మంత్రాన్ని పాటించాలి
*"ఓం అజిత: అధిప సర్వ సర్వేశ్వర నమోనమ:"*
అని **108** సార్లు వినాయకుడ్ని జపించవలయును.

# విద్యా,ఉద్యోగ సమాచారం

## తెలంగాణాలో...

జె.యల్.డి.యల్,డైట్ లెక్చరర్
టీచర్స్,టి.యస్.పి.యస్.పి.
ఆంధ్రప్రదేశ్
పంచాయితి సెక్రటరీలు,
పోలీస్‌కానిస్టేబుల్స్,
పోలీస్ సబ్ ఇనిస్పెక్టర్లు,
గ్రూప్1,2,

## ఆంధ్రప్రదేశ్‌లో...

| | |
|---|---|
| గ్రూప్1పోస్టులు | 94 |
| గ్రూప్2 పోస్టులు | 750 |
| గ్రూప్3పోస్టులు | 1000 |
| పంచాయితి సెక్రటరి | |
| టెక్నికల్ | 8 |
| డిప్యూటి సర్వేయర్లు | 1053 |
| నోటిఫికేషన్లు | |

## కేంద్రప్రభుత్వనోటిఫికేషన్లు

సెంట్రల్ ఎగ్జామ్స్

### బ్యాంకు

యూనియన్ బ్యాంకు ఆప్ ఇండియా క్రెడిట్
ఆఫీసర్,మేనేజరు,సెక్యూరిటీ ఆఫీసర్-8-7-2016
దేనా బ్యాంకు -స్పెషలిస్ట్ ఆఫీసర్,(యం.యఎం.జి -యస్-2
మరియు యన్.యన్.జి.యస్-4 -23-7-2016
ఓరియంటల్ బ్యాంకు -మేనేజరు పోస్ట్-24-6-2016
ఐ.బి.బి.యస్ (పి.డబ్ల్యు.ఇ) -పి.ఓ-4 మెయిన్స్
ఎగ్జామ్స్-20-11-2016
ఐ.బి.పి.యస్(సి.డబ్ల్యు.ఇ)క్లర్క్-6-మెయిన్
ఎగ్జామ్స్-31-12-2016.

### ఆర్.ఆర్.బి.

బెంగుళూరులో మెట్రో కార్పోరేషన్‌లో ట్రయిన్ ఆపరేటర్,సెక్షన్ ఇంజనీర్స్-
18-9-2016

### యస్.యస్.సి

స్టెనోగ్రాఫర్-గ్రేడ్-సి అండ్ డి ఎగ్జామ్స్-2016-30-7-2016
కంబైండ్ గ్రాడ్యుయేట్ లెవల్ -13,14-8-2016.(రెండు రోజులు)
కంబైండ్ హయ్యర్ సెకండరీ-10+2-25-9-2016
జూనియరల్ ఇంజనీర్‌సివిల్,ఎలక్ట్రికల్,మెకానికల్
-11-12-2016
మల్టీటాస్క్-నాన్‌టెక్నికల్ -8,22,1-2017.
యస్.ఐ.ఢిల్లీపోలీస్-4నుండి 7 జులై2016.
జూనియర్ ఇంజనీర్స్-24-7-2016.
కంబైండ్ గ్రాడ్యుయేట్ లెవల్- 8-2016 (రావచ్చు).


**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4**

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది.
వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-
యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.



మహిళా పేజి

# స్త్రీ శక్తి కి సమాయాత్తం కండి!

*ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్‌కు చెందిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటి వారు బ్రాహ్మణ స్త్రీల కోసం డ్రాక్వా గ్రూపుల్లా ఓ పధకాన్ని రూపొందించారు.ఈ పధకం ఇంకా ఏతేదీ నుండి ప్రారంభించేది ఇంకా వెల్లడించలేదు.కానీ అతి త్వరలోనే ఈ పధకం ప్రారంభం కానున్నది. మా మహిళా పాఠకుల సమాచార నిమిత్తం ముందుగా వివరాలు వెల్లడిచేస్తున్నాం.వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాం.*

పధకం వివరాలు:-

**1.** ఈ పధకంలో బ్రాహ్మణ కులస్థులైన వారే అర్హులు.ఈ స్త్రీశక్తి పధకంలో కనీసం ముగ్గురు మహిళలు వుండాలి. 10మందికి మించి ఉండకూడదు.

**2.** ఈ పధకం కాలపరిమితి 12నెలలు అనగా ఒక సంవత్సరం మాత్రమే.

**3.** ప్రతి గ్రూపుకు రూ.25,000/-ల ఋణం కోఆపరేటివ్ సొసైటి మంజూరు చేస్తుంది.

**4.** ఋణం తీసుకునేవారి స్ధితిని బట్టి ఎక్కువ మొత్తం ఋణం ఇచ్చేందుకు అవకాశం వుంది.

**5.** గ్రూపుకు మంజూరు చేసిన ఋణం ఇచ్చిన 2నెలల తరువాతనే ఋణం వసూలు చేయబడుతుంది.ఈ రెండు నెలలు ఎలాంటి వడ్డీని వసూలు చేయరు.

**6.** ఋణం తీసుకున్న 3వ నెల నుండి ఋణం తీసుకున్న మొత్తంలో 10శాతం అసలు చెల్లిస్తూ,1శాతం వడ్డీని సొసైటీకి చెల్లించాల్సి వుంది.

**7.** ఋణం తీసుకున్న రెండు నెలల తర్వాత ఋణం మొత్తం చెల్లిస్తే ఎలాంటి వడ్డీ చెల్లించాల్సిన పనిలేదు.

**8.** క్రమం తప్పకుండా ఋణం మొత్తం 10వాయిదాల్లో చెల్లిస్తే, గ్రూపులనుండి వసూలు చేసిన 1శాతం వడ్డీ మొత్తం సొసైటీ వద్ద ఫిక్సిడ్ డిపాజిట్ చేయబడి. ఏడాదికి 8శాదం వడ్డీ ఇవ్వబడుతుంది.

**9.** ఈ ఫిక్సెడ్ డిపాజిట్ 3సంవత్సరాల కాలం వరకు తిరిగి ఇవ్వబడదు.

**10.** అయితే ఈ ఫిక్సిడ్ డిపాజిట్ పై 50శాతం ఋణంగా ఇస్తూ ఏడాదికి 8.5శాతం వడ్డీని వసూలు చేస్తారు.

**11.** ఋణం క్రమంతప్పక కాలపరిమితిలోగా చెల్లిస్తే ఆయా గ్రూపులవారికి ఎక్కువ మొత్తం ఋణం ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

**12.** ఋణం క్రమంగా చెల్లించినపుడు ఈ ఋణంపై సొసైటీవారు 0శాతం వడ్డీతో ఋణం ఇచ్చినట్లు అవుతుంది.

## గ్రూపుకు కావలసిన అర్హతలు:-

10మంది సభ్యులు కలిసి ఒక లీడర్‌ను ఎన్నుకోవాలి..గ్రూపు సభ్యులకు పుట్టిన తేది,ఆధార్‌కార్డు, ఆదాయ ధృవీకరణ ఇస్తూ,ఋణం తీసుకొనుటకు అర్హత తెల్పాలి.ఎక్కడైనా పనిచేస్తూ వుంటే దాని వివరం,నెల ఆదాయం ఎంతో తెలపాలి. సొసైటీలో సభ్యత్వం నెంబరు వివరాలు,ప్రస్తుత చిరునామా వివరాలు,ఏ వ్యాపారం చేయుటకు ఋణం కావాలన్న వివరం తెలపాలి.అలాగే మీరు చేస్తామన్న వ్యాపారంలో మీకు ఉన్న అనుభవం తెలపాలి. సేవింగ్ బ్యాంకు నెంబరు,ఎపుడు నుండి బ్యాంకు ఖాతా వున్నదో తెలపాలి.గతంలో ఏబ్యాంకులోనైనా ఋణం తీసుకుంటే ఆ వివరాలు తెలపాలి.(ఇలా సభ్యులందరికీ సంబంధించిన వివరాలు తెలపాలి).దరఖాస్తులో పదిమంది సంతకాలు చేయాలి.అంతేకాదు ప్రతి సభ్యురాలి కుటుంబ వివరాలు తెలుపుతూ,తాను మరణించినా లేదా ఇతరత్రా ఇబ్బందులకు గురైతే ఋణం ఎవరు చెల్లిస్తారన్నది తెలుపుతూ,ఆ నామినీ(తదనంతర వారసులు) సంతకం కూడా చేయాలి.అంతేకాదు తీసుకున్న ఋణంపై సభ్యులందరూ బాధ్యత వహిస్తామని పరిచయ దరకాస్తులో 10మంది సంతకం చేయాలి.ఋణం తీసున్న తర్వాత ప్రామిసరీనోట్‌పై వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ సంతకం చేయాలి.

**గమనిక: ఏ వయసు వారికి ఋణ అర్హత వుండేది, ఆదాయం ఎంత మొత్తంలో వున్న వారికి ఈ అర్హత ఉండేది,ఎప్పటినుండి అ స్కీము ప్రారంభమయ్యేది సొసైటీవారు వివరాలు ఇంకా తెలుపవలసివుంది.**

**వైఫల్యం నిరాశకు కారణం కాకూడదు.కొత్తప్రేరణకు పునాది కావాలి.**

వ్యక్తిత్వ వికాసం

# కర్తవ్యం-బాధ్యత

శ్రీగురుభ్యోనమ: .**కర్తవ్యం=** చేయవలసిన కర్మను,చేయవలసిన సమయానికి ,చేయవలసిన విధంలో నిర్వర్తించడం దీనిలో కర్తకు ఫలితంతో సంబంధం వుండదు. విహితమైన తన పని తాను చేసుకపోవడం ఫలితం దైనానికి వదిలే లక్షణం. ఆది వైదికమైన సనాతన ధర్మంలోనిది. **ఉదాహరణ:** విశ్వామిత్రుడు నిద్రపోతున్న రాముని ప్రాత:సంధ్య దాటిపోతుంది. త్వరగా లేచి విహిత కర్మ చరణమనే నీ కర్తవ్యాన్ని ఆచరించు అని పలికారు. దాని ద్వారా ఆయన శిష్యునికి ధర్మబోధ అనే కర్తవ్యాన్ని నిర్వర్తించారు. మరోమారు చెప్పలేదు. లేచే దాకా వెంట పడలేదు. సుమతి అయిన రాముడు లక్ష్మణ సమేతుడై లేచి నియమిత కాలంలో సంధ్యావందన మాచరించాడు. ఇక్కడ విశ్వామిత్రుడు రామలక్ష్మణులు ఇద్దరు తమ తమ కర్తవ్యాలను నిర్వర్తించారు.

**బాధ్యత=** ఒక కర్మను ఫలితం ఆశించి నిర్వహించి తద్వారా ఫలితాన్ని ఎలాగైనా సాధించాలనే(పొందాలనే) లక్షణం. **ఉదాహరణ:** పైన చెప్పిన అంశాన్నే ఇక్కడ తీసుకుంటే ఒక వేళ రాముడు నిద్రలేవలేదు అనుకుందాం,అపుడు ప్రాత: సంధ్యవేళ దాటిపోతుంది. ఇంకా పిల్లలు లేవలేదని విశ్వామిత్రుడు బెంగ పెట్టేసుకుని,రామలక్ష్మణుల వెంట పడి లేపి బలవంతంగానైనా,స్నానం చేయించి,సంధ్యావందనం చేయించుట అనేది బాధ్యత. ఇక్కడ రామలక్ష్మణులతో విహిత కర్మాచరణం చేయించి, తమ కర్తవ్యపాలనం చేయించే బాధ్యతను విశ్వామిత్రుడు తీసుకున్నాడు.కర్తవ్యం,బాధ్యత రెండింటినీ చూడాలంటే **"ప్రహల్లాదో పాఖ్యానం"**తేలిక.ఒక విద్యార్థిగా కర్తవ్య దీక్షతో తన గురువులు చెప్పిన విద్య అంతా నేర్చుకున్నాడు. ప్రహల్లాదుడు అంతకు ముందే నారదుడు ఉపదేశించిన విద్య నేర్చుకున్నాడు తన తండ్రి.అవైహితమైన భాగవత వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నాడని తెలిసి తన పుత్ర ధర్మంగా తన వంతు కర్తవ్యంగా మంచి చెప్పాడు. హిరణ్యకసిపుడు ఏదోలా చేసి,తన కొడుకుని తన దారిలో తెమ్మని బాధ్యతను గురువులకు అప్పగించాడు. తన కొడుకు తాను కోరుకున్నవిధంగా మారేలాగా,తాను కోరుకున్న ఫలితాన్ని పొందేంతవరకు ఏదో ఒకటి చేయమని ఆజ్ఞాపించాడు. ఇక సరసింహావతారం తరువాత హిరణ్యకసిపుని సంహారం జరిగింది. ఆపై తన తండ్రి అంత బాధపెట్టినా,ప్రహల్లాదుడు పుత్ర ధర్మంగా తన కర్తవ్యాన్ని మరువలేదు. తన కర్తవ్యంగా ఆ నరసింహునితో తన తండ్రికి ఉత్తమలోకం కలిగించమని వేడుకున్నాడు. తప్పు ఏదో ఒకటి చేసి,నీవు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టలేదు.

## ఆత్మ-పరమాత్మ కలుస్తాయా?

నిద్రపోతున్నప్పుడు మన ఆత్మ పరమాత్మతో కలుస్తుందని మన వేదాంత శాస్త్రాలు పేర్కొంటున్నాయి. నిజంగానే ఈ రెండూ ఒక్కటిగా కలుస్తాయా? అనే ధర్మసందేహం ప్రతి ఒక్కరిలోనూ వుంటాయి. నిజంగానే ఈరెండూ కలుస్తాయట.ఇది ఎలాగంటారా? అంటే ఈ ఘటన చదవండి–

సాధారణంగా మన శరీరాల్లో ఐదు కోశాలు వుంటాయని వేదాంత శాస్త్రం చెబుతుంది. అన్నమయ కోశం,మనోమయ కోశం,ప్రాణమయ కోశం,విజ్ఞానమయ కోశం,ఆనందమయ కోశం ఇవి పొర పొరలుగా వుంటాయి. అన్నింటికన్నా పై పొర అన్నమయ కోశం.ఇది అన్నిటింకన్నా లోపలిపొర ఆనందమయ కోశం,ఒకదానిలో ఒకటి ఇమిడిపోయే లక్కపిడతలలాగా వుంటాయట. వీటిలో నాలుగవది.విజ్ఞానమయ కోశం అంటే ఆత్మ ,ఐదవది ఆనందమయ కోశం అంటే పరమాత్మ. ఇందు లో ముందు కోశాలు దేహం,మనస్సు,ప్రాణం అంటారు. అంటే దేహం మనస్సు,ప్రాణం ఆత్మ,పరమాత్మ వరుసలో వుంటాయి. దీనికి తోడు ఇంద్రియాలన్నింటినీ కలిగి యుండేదే దేహం.నాలుగో తొడుగైన ఆత్మ మనము మెలుకువగా ఉన్నప్పుడు దేహం మనసుల వైపు అంటే విషయాలవైపు తిరిగి వుంటుందట.అదే గాఢ నిద్రలో వున్నప్పుడు దేహం,ఇంద్రియాలు,మనస్సు విశ్రాంతి తీసుకుంటాయి. ఆ సమయంలో ఆత్మ పరమాత్మ వైపు అంటే విజ్ఞానమయ కోశం అయినందున ఆనందమయ కోశానికి అభిముఖం అవుతుంది. మన రెండు అరచేతులు కలసి నమస్కరించినట్లు అన్నమాట. అదే ఆత్మ పరమాత్మను కలత లేని నిలకడ గల గాఢ సుషుక్తిలో చేరుకోవడం అంటే ఆత్మ పరమాత్మలు గాఢనిద్రలో కలుస్తాయన్నమాట.

రెగ్యులర్

## చిన్నారుల పేజి

# ప్రతిజ్ఞాపాలన

స్వాతంత్ర్య సమరయోధునాటి కథ



**స్వ**రాజ్యంకోసం ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్న రోజులవి. ప్రతి భారతీయుడు **"వందేమాతరం"** నినాదాలు చేస్తూ,బ్రిటీషర్లకు కంటికి నిద్రపోకుండా చేశారు. స్వదేశాభిమానంతో విదేశీ వస్తు బహిష్కరణ చేశారు. అట్లా బాహ్యంగా అంతరింగికంగా విదేశీయతను తన నుండి దూరం చేశాడు ఒక న్యాయవాది. అతడు ప్రఖ్యాతి న్యాయవాదియైన తెల్లవాళ్ళ న్యాయస్థానంలో అడుగు పెట్టనని ప్రతిజ్ఞ బూనాడు.

డిసెంబరు 1946 సంవత్సరంలో కాంగ్రెస్ మహాసభలు బెల్గాంలో జరిగాయి. ఎందరో ప్రముఖులు ఆ సభలలో పాల్గొనటానికి వచ్చారు. ఈ ప్రసిద్ధ న్యాయవాది కూడా వచ్చారు. అందరూ చూస్తుండగా ఇందోర్ మహారాజు కంగారుగా వచ్చి సరాసరి ఆ ప్రముఖ న్యాయవాది దగ్గరకు వెళ్ళాడు. అందరూ విభ్రమంతో చూడసాగారు.

అయ్యా ! గొప్ప చిక్కొచ్చి పడింది.నా తరుపున మీరే వాదించాలి. ఈ 10లక్షలు మీద్ద వుంచండి. కేసు గెలిచిన తరువాత,మరో10లక్షలు సమర్పిస్తాను అని అర్థించాడు ఇందోర్ మహారాజ్. ఆరోజుల్లో 10లక్షలు నిజంగా చాలా పెద్ద మొత్తం. ఇందోర్ రాజుమీద హత్య చేయించినట్లు ఆరోపించబడింది. కేసు వైస్రాయి ముందు విచారింపబడుతుంది. కాబట్టి వాదించే న్యాయవాది బాగా ప్రజ్ఞాశాలియై వుండాలి. అందుకే ఇందోర్ మహారాజ్ ఈ న్యాయవాదిని ఎన్నుకున్నారు.

మరెవరైనా అయివుంటే మహాభాగ్యం అని కేసు ఒప్పుకొనేవారే.కానీ ఆ న్యాయవాది నిష్కర్షగా అన్నాడు. అయ్యా! క్షమించండి. **ఆంగ్ల న్యాయస్థానాలలో అడుగు పెట్టనని ప్రతిజ్ఞ చేశాను. మళ్ళీ స్వాతంత్ర్యం వచ్చాకే నేను న్యాస్థానాలలోకి వస్తాను.** ధన ప్రలోభంతో ఈ కేసు ఒప్పుకొని ఆత్మవంచన చేసుకోలేను అని జవాబిచ్చాడు ఆ న్యాయవాది. సత్యవాక్కు పరిపాలనను చూసి,ముగ్ధుడైన రాజు మరో న్యాయవాదిని ఎన్నుకున్నాడు.

ఆ న్యాయవ్యాది **"దేశబంధు"**గా ఖ్యాతిగడించిన ***చిత్తరంజన్‌దాస్.***

***ఈ కథలోని నీతి మరొక్కమారు చూద్దాం!***

ఏమైనా కానీ,ఏమైనా కానీ అన్నమాట నిలబెట్టుకోవటం నిజమైన భారతీయుని లక్షణం. లక్షలాది రూపాయలు వస్తున్నా కొంచెం కూడా ప్రలోభ పడకుండా చిత్తరంజన్‌గారు ఆధనాన్ని తృణప్రాయంగా ఎంచి,తన మాటకు కట్టుబడ్డారు అందుకే ఆయన **"దేశబంధు"** అయ్యారు.

**నాకే అన్నీ తెలుసు అనుకునే వ్యక్తి కంటే అతనితో వాదించేవాడే ఎక్కువ మూర్ఖుడు.**

# పొన్నగంటి కూర

## ఆరోగ్య యజ్ఞం

రక్తాన్ని శుద్ధి చేయడానికి మనకు ఎంతో ఉపకరిస్తుంది పొన్నగంటి కూర. అంతేకాదు దీనివల్ల బరువు తగ్గడం,సురగడం,శరీర సౌష్టవం పెరగడం వంటి ఎన్నో ఉపయోగాలు వున్నాయి. రక్తాన్ని శుద్ధి చేసేందుకు సుభ్రం చేసిన పొన్నగంటి ఆకును కట్‌చేసి పెసరపప్పు,చిన్నఉల్లిపాయలు,జీలకర్ర,వెల్లుల్లి, మిరియాల పొడి చేర్చి ఉడికించి తీసుకుంటే సరిపోతుంది.

**బరువు తగ్గాలను కున్నవారు:** పొన్నగంటి కూరను ఉడికించి, ఉప్పు,మిరియాల పొడిని చేర్చి తీసుకుంటే బరువు తగ్గుతారని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

**బరువు పెరగాలనుకొనేవారు :-** కందిపప్పు, నెయ్యితో పొన్నగంటి కూర కలిపి తీసుకుంటే బరువు పెరుగుతారు. శరీరానికి మేలు చేయడంతోపాటు పొన్నగంటి కూర తీసుకోవడం ద్వారా శరీరఛాయను మెరుగుపర్చుకోవచ్చు.

ఎక్కువ ఎండలో తిరిగి పని చేసేవారికి,గంటలకొద్దీ కంప్యూటర్ల ముందు కూర్చునేవారికి కంటిక్రింద నల్లటి వలయాలు ఏర్పడు తాయి. అలాంటి సమస్యలు ఎదురయితే పొన్నగంటి ఆకుతో తాళింపు చేసుకుని తీసుకుంటే ఫలితం వుంటుంది. ఇంకా ఈ ఆకు కూర నోటి దుర్వాశన పోగొడుతుంది. అలాగే గుండెకు, మెదడుకు ఉత్సాహం ఇస్తుంది.

## మీరు చదవదగిన పుస్తకాలు!

శ్రీ ఓరుగంటి వేంకటరమణయ్య రచనలు:-

**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ. 25/-

**శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:-**

**ఓంకార విజ్ఞానము**

ఓంకారశక్తి వివరము రూ. 50/-

**పరకాయప్రవేశ విద్య**

మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా?రూ. 25/

**గీతా ప్రెస్‌వారి**

**సంధ్యోపాసవిధి** రూ. 25/-

**ఇతరములు:-**

**ఆరోగ్యభాగ్యంకోసం హోమియోపతి**

డా॥పరకాల రమణారావు రూ.30/

**యజుర్వేద సంధ్యావందనం పుస్తకం** రూ. 25/-

**యజుర్వేద సంధ్యావందన వి.సి.డి + సంధ్యావందన పుస్తకము** రూ. 130/-

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ. 35/-లు పంపిన రిజిస్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

**వివరాలకు:-**

**యజ్ఞోపవీతం**
శివాలయం వీధి,
మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.
సెల్: 9966250595/9440458966

**యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే !**





# జులై నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త :

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,

### మేషం :



శుభకార్యప్రయత్నాలు వేగంగా సాగుతాయి. అందరినుండి సహకారం బాగా అందుతుంది. ఆరోగ్యవిషయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి. కొత్తప్రయత్నాలు చేయవద్దు. తరచు బుద్ధిమాధ్యం ఏర్పడుతుంది. కుటుంబంలో పెద్దలు,పిల్లల యొక్క ఆరోగ్య అభివృద్ధి విషయం పరిపూర్ణంగా అనుకూలము. వృత్తివిద్యా,ఉద్యోగ,వ్యాపార విషయాలు రోజువారేయే కాక స్థాన చలన ప్రయత్నాలు కూడా వేగంగా సాగుతాయి. ఆర్థిక విషయాలలో అనుకూల స్థితి నున్ననూ,ఋణవిషయంగా ఇబ్బందులు ఉంటూనే వుంటాయి. విద్యార్థులకు,షేరు వ్యాపారులకు మంచి కాలము.ఈనెల గ్రహశాంతి కోసం శని,కుజ శాంతి చేయించండి.

### వృషభం:



ఎవరినీ నమ్మి ఏకార్యమూ చేపట్టవద్దు. దైరప్రాంత ప్రయాణాలు విరమించండి. వాతరోగ సమస్యలు వున్నవారికి ఈనెల ఇబ్బంది స్థితి ఎక్కువవుతుంది. ప్రతి విషయంలోనూ,వాక్ నియంత్రణ చేసి ముందుకు వెళ్ళండి. బంధుమిత్రులతో కలహం రాకుండా జాగ్రత్తలు పాటించండి. వృత్తిరీత్యా ప్రతి విషయం స్వయంగా చూసుకోండి. వ్యాపారులకు ఆశించిన ఫలితములు వుండవు. ఆర్థిక విషయాలలో ఆదాయం సాధారణ స్థాయిలోనూ,ఖర్చులు ఎక్కువగా వుంటాయి. ఋణ సౌకర్యం బాగుంటుంది. విద్యార్థులకు,షేర్‌వ్యాపారులకు నష్టం వుండదు.ఈనెల గ్రహ శాంతి కోసం శనికి,శుక్రునికి జపము,దానం అవసరము.

### మిథునం:



ప్రతి పనిలోనూ తెలివిగా ప్రదర్శించి,కార్యసానుకూలత పొందుతారు. ఆరోగ్యం బహు అనుకూలం. 15వ తేదీ వరకు కొంచెం చికాకులు వున్ననూ,క్రమంగా చికాకులు తొలగిపోతాయి. శుభకార్య,పుణ్యకార్య ప్రయత్నాలు,ప్రయాణాలు,స్థాన చలన ప్రయత్నాలు అన్నీ సాధారణ అనుకూలంగా వుంటాయి. వృత్తిరీత్యా అన్ని విషయములు అనుకూలమే.క్రమంగా రోజు రోజుకు మంచి మార్పులు చేకూరే అవకాశం వున్నది. ఆర్థిక విషయాల యందు ఆదాయం వ్యయం ఋణ విషయాలయందు సాధారణ స్థితి.విద్యార్థులకు,షేరు వ్యానారులకు కాలం యోగమే. ఈనెల గ్రహశాంతికోసం లక్ష్మీనృశింహ కరావలంబ స్తోత్రం పారాయణ చేయండి.

### కర్కాటకం:



కుటుంబంలో పెద్దల యొక్క ఆరోగ్యస్థితి,పిల్లల యొక్క ఆరోగ్యస్థితి,అభివృద్ధి విషయాలయందు అనుకూలం తక్కువ. మంచి ఆలోచనలు చేస్తారు. 15వ తేదీ నుండి ప్రయాణం చేయవచ్చు. 15వరకు ప్రయాణాలు చేయవద్దు. పుణ్యక్షేత్ర సందర్శనలు చేస్తుంటారు. వృత్తిరీత్యా అధికారులతోనూ.తోటివారితోనూ జాగ్రత్తలు పాటించాలి.ఆర్థిక విషయాల ఆదాయం,వ్యయం రెండూ 15వతేదీ వరకు అనుకూలం తక్కువ. విద్యార్థులకు,షేరు వ్యాపారులకు అనుకూలమే. ఈనెల గ్రహశాంతికోసం దుర్గా అనుష్టానం చేయండి.

### సింహం :



శుభకార్యప్రయత్నాలు,పుణ్యకార్య ప్రయత్నాలు వేగంగా చేస్తారు.ప్రయాణ విషయముల యందు చికాకులు వుంటాయి. వాహనాలు నడిపే విషయములో గాయములు అవ్వకుండా జాగ్రత్త పడండి. క్రమ క్రమంగా చికాకులు పెరిగే అవకాశం వుంటుంది. మానసిక అశాంతికి తరచుగా లోనవుతారు. వృత్తిరీత్యా శ్రమ ఎక్కువ అవడం మరియు లాభదాయక ఫలితాలు అందుకోవడం వంటివి మంచి ఫలితాలు వుంటాయి. ఆర్థిక విషయాలలో అన్ని పనులు అస్తవ్యస్తంగా వుంటాయి. అవసరానికి ఋణములు సర్దుబాటుకాని పరిస్థితి ఏర్పడును. విద్యార్థులకు గురు బలం వలన మంచి ఫలితాలు వుంటాయి. ఈనెల గ్రహశాంతి కోసం 8వ తేదీ తరువాత శుక్ర శాంతి చేయించండి.

మిగతా ప్రక్క పేజీలో . . .

## కన్య :



క్రమేణా ఈనెల సానుకూల ఫలితాలు పెరుగుతాయి. గురు,రాఘువులు బాగుండక పోయినా, మిగిలిన గ్రహములు,వాటి సంచార ఫలితములు బాగున్నాయి. ఏపనీ సరిగా ఆగకపోయినా,ప్రతి పనిలోనూ విజయం సాధించగలమనే ఆనందం సదా మీవెంట వుంటుంది. అంతటా అభివృద్ది వార్తలు వింటారు. ఆనందిస్తారు. వృత్తిరీత్యా చేస్తున్న ప్రతి పనీ క్రమంగా లాభిస్తుంది. వేగంగా పనులు చేయడంలో స్వయంగా చేయడం మంచిది. ఆర్ధిక విషయాలలో ఆదాయం,వ్యయం రెండూ మీ ఆధీనంలో వుంటాయి. ఋణ సౌకర్యం బహు అనుకూలం. విద్యార్ధులకు,షేర్ వ్యాపారస్థులకు ఈనెల అనుకూలం.ఈనెల గ్రహ శాంతి కోసం రోజూ గరికతో గణపతిని అర్చించండి.

## తుల :



ఒక విశేష,విచిత్ర కాలము. చాలా సమయాల్లో అందరూ సహకరిస్తారు కానీ,ఎవరినీ నమ్మలేని స్థితిలో వుంటారు. ఒక్కోక్కసారి మీ ప్రవర్తన మీకు ఇబ్బందికరం అవుతుంది. కుటుంబ విషయాలు,ఆరోగ్య విషయాలు,కోర్టు వ్యవహారములు,11వ తేదీ తరువాత అనుకూల స్థితి ఇస్తాయి. వృత్తిరీత్యా ఉద్యోగ విషయములలో జాగ్రత్త వహించండి. వ్యాపార విషయములు బహు అనుకూలం. ఆర్ధిక విషయాలయందు ఆదాయం బాగుంటుంది. ఖర్చులు సాధారణం.ఋణ వ్యవహారములు అనుకూలమే. విద్యార్ధులకు,షేరు వ్యాపారులకు లాభదాయకమే. ఈనెల గ్రహశాంతికోసం సుబ్రహ్మణ్య ఆరాధన చేయండి.

## వృశ్చికం:



కుటుంబ కలహాలు రాకుండా జాగ్రత్తపడండి. ప్రతి విషయంలోనూ తెలివితేటలు ప్రదర్శించి,సమస్యలను దూరం చేసుకుంటారు. కార్యవిజయమే ప్రధానాంశముగా అందరితోనూ స్నేహంగా మెలుగుతారు. కులాచారంకు సంబంధించిన కార్యములలో తరచుగా పాల్గొంటారు. బంధుమిత్రుల సహకారం బాగుంటుంది. వృత్తిరీత్యా అంతా సానుకూలమైన కాలము. అధికారులు ,తోటివారు బాగా సహకారం చేస్తారు. ఆర్ధిక విషయాలయందు ఆదాయం,వ్యయం అంతా అనుకూలంగా వుంటాయి. విద్యార్ధులకు శ్రమ ఎక్కువ.ఫలితం సాధారణం. ఈనెల గ్రహశాంతి రావిచెట్టుకింద వున్న ఆంజనేయస్వామిని అర్చించండి.

## ధనుస్సు :



ప్రయాణాలు చేయవలెనన్న కాంక్ష అధికంగా వుంటుంది. చేసే ప్రతిపనీ వదిలివేసి,ఇతర కార్యముల మీద దృష్టి పెడుతుంటారు. శుభసంబంధంగాను,పుణ్యకార్య విషయంగాను ఎక్కువ ప్రయాణాలు చేస్తారు.బంధు మిత్రులు రాకపోకలు అధికమవుతుంటాయి. మిత బాష చాలా అవసరం. వృత్తిరీత్యా ఉద్యోగ,వ్యాపార విషయాలయందు మంచి ప్రోత్సాహకరమైన ఫలితాలు వుంటాయి. ఆర్ధిక విషయాలయందు అభివృద్ధి వుంటుంది. ఋణ విషయములు మరియు ఖర్చులు అదుపులోనే వుంటాయి.విద్యార్ధులకు,షేరువ్యాపారులకు శ్రమ అధికం.ఈనెల గ్రహశాంతికోసం 11వతేదీ తరువాత శని,కుజ జపం చేయించండి.

## మకరం :



తొందరపాటు నిర్ణయాలు చేయవద్దు. కుటుంబ వ్యవహారములయందు ఇతరుల ప్రమేయంనకు అవకాశం ఇవ్వవద్దు. బంధువర్గంకు కలహములు రాకుండా చూసుకోండి. ఆరోగ్యం బహు జాగ్రత్తగా గమనించాలి. తరచు వస్తు నష్టం జరుగుతుంది. నిరుత్సాహం పెరుగుతుంది. వృత్తిరీత్యా అన్ని కోణాలలోనూ వర్కర్ల సమస్య వుంటుంది. ఆశించిన ప్రశాంతతలు వుండవు. ఆర్ధిక విషయాలయందు బహు జాగ్రత్త పాటించవలసిన కాలము. తెలియకుండా సమస్యలు రాగలవు. విద్యార్ధులకు, షేరువ్యాపారులకు కాలం అనుకూలము. ఈనెల గ్రహ శాంతి కోసం దుర్గాసప్తశ్లోక పారాయణం చేయండి.

## కుంభం :



కొంతకాలం బాగుంటుంది. కొన్ని విషయాలు సానుకూలంగా వుంటాయి. అయితే ఉన్నట్లుండి సమస్యలు చాలా వచ్చి పడుతుంటాయి. మానసిక అశాంతి,ఆందోళలు కూడా వస్తాయి.ఏ పనిలోనూ మంచి నిర్ణయాలు చేయలేవు. కుటుంబ విషయంలో మంచిఫలితాలు చాలా తక్కువగా వుంటాయి. వృత్తిరీత్యా ఏదో అద్భుతం జరిగి అంతా మంచి ఫలితాలతోనే జరుగును. అయినా అధికారులతో జాగ్రత్త అవసరం.ఆర్ధిక విషయాలయందు సర్దుబాటు విషయంగా చికాకులు వస్తుంటాయి. ఋణ ప్రతిబంధకాలు వుంటాయి. విద్యార్ధులకు,షేరువ్యాపారులకు శ్రమ ఎక్కువ. ఈనెల గ్రహశాంతికోసం వరాహకవచం పఠించండి.

## మీనం :



ఏ విధమైన నష్టం లేకుండా మంచి ఫలితాలు తీసుకుంటూ ముందుకు సాగుతుంటారు. ఆరోగ్యం కుటుంబస్థితి సంఘంలో గౌరవ మర్యాదలు బాగా అనుకూలంగా వుంటాయి. ఏ పనియైనా తెలివిగా తేలికపాటి ప్రయత్నం చేయడం ద్వారా సుఖజీవనం చేసే అవవకాశం వస్తుంది. వృత్తిరీత్యా అందరితో మీరు స్నేహంగా ప్రవర్తించి,అన్ని విషయాలలో మంచి ఫలితాలు అందుకుంటారు. ఆర్ధిక విషయాలయందు ఆదాయం. వ్యయం ఋణ విషయాలన్నీ సానుకూలమే. విద్యార్ధులకు,షేరు వ్యాపారులకు మంచి కాలమే. ఈనెల గ్రహశాంతికోసం శివుని అభిషేకం చేయించండి.

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు :

**1.** ఈవనిసాయిశివరామ్,వైదీకి,వెలనాడు,15-11-1973,గం॥. 1.21ఏ.యం.,విజయవాడ,హరితస,పునర్వసు- 2వ పాదం, 5.7",బి.కామ్., యం.బి.ఏ.,బ్రాంచి మేనేజరు, యస్.బి.ఐ. క్యాప్ సెక్యూరిటీస్, బెంగళూరు, వార్షికంగా. రూ.6లక్షలు,**కా.వి:**సాంప్రదాయమైన కుటుంబం, వైదీకి,వెలనాడు శాఖ,**వివరాలకు:** ఈ.వెంకటప్పయ్య, ఇం.నెం.16-3-26, కౌతావారి వీధి,పూర్ణా నందం పేట, విజయవాడ-520003, సెల్:9393868693, ఫోన్:0866-2573566,(5-3)

**2.** సురపరాజు సూర్యనారాయణ,హరితస,ఆరువేల నియోగులు,వయసు 32సం॥లు,పదవ తరగతి, పురోహితం, నెలకు రూ.10వేలు,5.6",**కా.వి:** గృహిణి,**కాంటాక్టు:** సూరపరాజు వెంకట రంగారావు, కొత్తమల్లారెడ్డిపురం,వెల్దుర్తి మండలం,గుంటూరుజిల్లా.- 522613,సెల్:9704087435.

**ఉచితం! ఉచితం! ఉచితం**

పురోహిత,అర్చకులు,క్యాటరింగ్ చేసేవారికి మరియు 35సంవత్సరాలు దాటిన వధూవరుల జాబితాను ఉచితంగా ప్రచురించగలం.

వారి బయోడేతో పాటు,పాస్‌పోర్ట్ ఫోటోను వధూవరులు పంపిన 'యజ్ఞోపవీతం" పత్రికలో ఉచితంగా ప్రచురింగలం. ఇది కేవలం జులై నెలలో పంపేవారికే కలదు. వెంటనే త్వరపండి.

**వివరాలకు: 9966250595**ను సంప్రదించండి.

**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి,బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**
**వివరాలకు: 9966250595.**

**కొద్ది కాపీలే ఉన్నాయి!**
**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3**
**500మంది అమ్మాయిలు+ 300 అబ్బాయిల వివరాల జాబితా**
**వెల రూ.200/-యం.ఓ చేసిన కొరియర్‌లో పంపుతాము.**
**వివరాలకు:**
**యజ్ఞోపవీతం,శివాలయం వీధి, మార్కాపురం-523316,ప్రకాశంజిల్లాను సంప్రదించండి!**



చదవండి! సాయిసన్నిధి



## బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్



శ్రీ.ఎ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.
ఫోన్: 040-23046192,సెల్:9963203924.

## వధువులు:

**1ఆరువేల నియోగులు,**మిరదొడ్డి శేషారావు,27-2-1992,5.1",మూల,సిరిపూర్ కకజ్‌నగర్,రాత్రి. గం॥ 2లకు,బిటెక్,/సివిల్),యం.టెక్(నీట్),విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కాలేజి,అసిస్టెంట్ ప్రొఫెసర్,నెలకు. రూ.40వేలు, **కా.వి:** 25-27సం॥లు,5.4-5.6" **కాంటాక్టు:** శ్రీనివాసరావు,సిరిపూర్ కాగజ్‌నగర్, ,సెల్:07173254027,09404165001.

**2.మధ్వ,**శ్రీవత్సస,యు.శ్వేత,7-5-1992, పుబ్బా, రాత్రి.7.40,బి.టెక్,5.1",,విజ్ఞానజ్యోతి ఇనిస్ట్యూట్, వార్షికంగా రూ.6లక్షలఆదాయం,**కా.వి:** పి.జి/,బి.టెక్, 25-28సం॥లు, **కాంటాక్టు:** వి.వి.. కృష్ణా,హైదరా బాద్, సెల్:08008700333, 9014120091.

**3.మధ్వ,**జమదగ్ని,ప్రతినిధి,అమిష, 19-2- 1986, మృగశిర-3,హైదరాబాద్‌లో రాత్రి.గం॥9.08 లకు,, 5.4",బి.టెక్,.,యం.బి.ఏ., హైదరాబాద్, **కావి:** బ్రాహ్మణ,,పి.జి.,2సం॥ల తేడా,, **కాంటాక్టు:** జి.యస్.ప్రతినిధి,హైదరాబాద్,సెల్: 9985190286, 040-27731659.

**4.ఆరువేల నియోగులు,**శ్రీవత్సస,యల్లా ప్రగడ దీపిక, 6-1-1991,రాత్రి,గం॥2.45ని॥లకు,ఉత్తర-4వ పాదం,5.4", తెలుపు,యమ్.టెక్, హైదరా బాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి,సం॥కి రూ.13 లక్షలు, **కా.వి:** ప్రభుత్వ స్థిరమైన ఉద్యోగం, 5.6"పైన,3సం॥ల తేడా,**కాంటాక్టు:**తల్లి శోభ,ఉయ్యూరు, సెల్:8976235017,9703946662.

## వరులు:

**1.,వైదికి,వెలనాడు,**శ్రీవత్సస,పోతుకుచ్చి శ్రీరామ కుమార మల్లిక, 26-5-1974, పుష్యమి,ఉద॥ 10-28ని॥లకు,ఏలూరు, తెలుపు,5.10",యంబి.ఏ., వ్యాపారం,నెలకు రూ.30వేలు,,**కా.వి:**శాఖాభేదం లేని, డిగ్రీ చేసినవారు,**కాంటాక్టు:** తండ్రి కామేశ్వర రావు,హైదరాబాద్,,సెల్: 040-23040201, సెల్:9705191005.

**2.ఆరువేల నియోగి,**శ్రీవత్సస,నిరదొడ్డి రమేష్, 11-9-1988, గం॥10.40ని॥లకు,పుబ్బా,5.9",యం.టెక్,అసిస్టెంట్ ప్రొఫెసర్,యస్.వి.ఐ.టి.ఇంజనీరింగ్ కాలేజి,సికింద్రాబాద్,నెలకు రూ.30 వేలు,స్వంత ఇల్లు,**కా.వి:** పి.జి,23-26సం॥లు,జాతకం పట్టింపు కలదు,, **కాంటాక్టు:** తండ్రి-నరసింహారావు,అశ్వాపురం,ఖమ్మం,,సెల్: 08746224204,9440263381

**3.వైదికి,తెలగాణ్యులు,**శనగవరపు కృష్ణకుమార్,,7-12-1987, ఉదయం.12.37,రామకృష్ణాపురం,చీరాల,ఆరుద్ర-1వ పాదం, ,5.8",తెలుపు, బి.టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, వార్షిక ఆదాయం.రూ.6లక్షలు,**కా.వి.:** బి.టెక్/డిగ్రీ,శాఖ/ఉపశాఖలు, **కాంటాక్టు:** తండ్రి యస్.యల్.నరసింహారావు,రిటైర్డ్ పోస్టుమాస్టర్,ఏలూరు,,సెల్: 08812246021,9440713474.

**4.ఆరువేలనియోగులు.**కాశ్యపస,అట్లూరి అశ్విన్ ,3- 5-1981,యం.యస్.సి. (ఎలక్ట్రానిక్స్),స్వంత వ్యాపారం,నెలకు రూ.25వేలు,స్వంత ఇల్లు, **కా.వి:** డిగ్రీ,శాఖాభేదం లేదు,**కాంటాక్టు:** తండ్రి ఏ.వి.యల్. యన్.రావు, హైదరాబాద్,సెల్: 8184874568.

*పెళ్ళికాని వారు చదువుకోవాల్సిన శ్లోకం:-*

**కామేశ్వరాయ కామాయ కామపాలాయ కామినే!**

**నమ: కామ విహారాయ రామరూప ధరాయ చ!!**

**ఈ శ్లోకాన్ని రోజుకు 28సార్లు,40రోజులు చదవాలి.ఇలా చదివితే వివాహం కాని వారలకు వివాహం కుదురుతుంది.భార్యాభర్తలు అన్యోన్యంగా కలిసి ఉంటారు.**

**ఇంటర్‌నెట్‌లో**
**మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**
యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో
"యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/
అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,3నెలల
పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో
ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు పత్రికను
ఉచితంగా మీకు పంపబడుతుంది.
కేవలం **రూ.1050/-** మాత్రమే.
**వివరాలకు:** సెల్:9966250595

# బ్రాహ్మణ వివాహ పరిచయవేదికలు

**1.జులై 10వతేదీన ప్రకాశజిల్లా కందుకూరులో** కనిగిరి శ్రీహనుమాన్ బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం (9/56, జవహర్ లాల్‌వీధి)వారు నిర్వహిస్తున్నారు.కందుకూరులోని పోస్టాఫీసు దగ్గరలోని శ్రీజనార్ధనస్వామి వారి కల్యాణ మండపంలో బ్రాహ్మణ వధూవరుల పరిచవేదిక నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జి.వి.మల్లికార్జునరావు తెలిపారు.వివరాలకు:సెల్:30702
729680 సంప్రదించగలరు.

**2.ఆగష్టు15వ తేదీన హైదరాబాద్‌లో కూకట్‌పల్లి** నగర బ్రాహ్మణ సమాఖ్య వారు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి,కె.పి.హెచ్.బి.కాలని రమ్యా సెంటర్,శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.20వ జాతీయ స్థాయి బ్రాహ్మణ వివాహ పరిచయవేదికను నిర్వహిస్తున్నారు.వివరాలకు: బి.ఆర్.కె.శివప్రసాద్,సెల్:9866552247, సి.వి.రావు,సెల్:998922 9271, ఠాగూర్,సెల్:9704090108,సుశీల రాజగోపాల్:9948 687281.

యజ్ఞోపవీతం వివాహ బంధం ఇంటర్‌నెట్‌లో మీ వధువు/వరుని వివరాలు ఉంచడానికి 3నెలలకు రూ.1050/–మాత్రమే.మూడునెలలు ఇంటర్‌నెట్‌లో ఉంచడమే గాక,యజ్ఞోపవీతం మాసపత్రికలో ఉచితంగా ప్రచురిస్తూ,వారికి పత్రికను ఉచితంగా పంపబడును. ––సంపాదకులు

**ఫోటోతో రూ.200/-ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధం పేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**
**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:..............................................................................................
పుట్టిన తేది:..........................
నెల:.............................సంవత్సరం:.................................
శాఖ.................................... గోత్రం:..............................
నక్షత్రం:....................................
చదువు:.........................................
ఎత్తు:..................................రంగు:............................
ఉద్యోగ వివరాలు:..........................................................జీతం వివరాలు (నెలకు)రూ..................
కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.........................................................................
.......................................................................................................................
పూర్తి చిరునామా::–.............................................................................................
.......................................................................................................................
ఫోన్:.............................సెల్:.................................మీరు యం.ఓ.చేసినతేది:....................

**<u>గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-</u>**
**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో**

సంబంధిత వ్యక్తి సంతకం


Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik



# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 4

2016 సం॥రంలో విడుదలయ్యింది !

ఈ ప్రత్యేక సంచికలో 990 మంది అమ్మాయిల వివరాలు,
వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు.
ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును.
ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరుచుతుంది.



ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును.
ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాలవారు 320/- కట్టిన రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును


**వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.**
**సెల్ : 99662 50595 , 94404 58966**

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?


అయితే దీని కొరకు రూ. **400/-** మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేదీ, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

**వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.**
**సెల్ : 99662 50595 , 94404 58966**

# యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.



+



= 150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించవలెను. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా ఇవ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్టులో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

July 2018 YAGNOPAVEETAM

# యజ్ఞోపవీతం వారి నెట్ సైట్‌లో, యజ్ఞోపవీతం వివాహ బంధంలో మీ అబ్బాయి / మీ అమ్మాయి వివరములు రిజిష్టర్ చేయించుకోండి.

## యజ్ఞోపవీతం వివాహ బంధంతో మాకు వివాహమైంది.



[illegible]

మేము వెంటనే వివాహం జరుపుకొంది. యజ్ఞోపవీతం వివాహబంధంలో రిజిస్ట్రేషన్ వివరములు బయోడేటా + మంచి ఫోటో + మీకు కావలసిన అబ్బాయి/అమ్మాయికి ఉండవలసిన లక్షణాలు తెలుపుతూ కేటగిరి-

1) క్లాసిక్-90 రోజులు రు. 1050/-చెల్లించిన నెట్‌లో మీ వివరములు ఫోటో పెడుతు+ఉచితంగా 3 నెలలు యజ్ఞోపవీతం మాసపత్రికలో మీ అబ్బాయి/అమ్మాయి వివరములతో ఫోటోతో ప్రచురించబడును. మరియు 3 నెలలు పత్రిక ఉచితముగా పంపబడును.

2) క్లాసిక్ ప్లస్-120 రోజులు రు. 1550/- చెల్లించి మీ అబ్బాయి / అమ్మాయి వివరాలు ఫోటోతో నెట్‌లో పెడుతు+ఉచితంగా 4 నెలలపాటు యజ్ఞోపవీతంమాస పత్రికలో ఉచితంగా ప్రచురించబడును. 4 నెలలపాటు పత్రిక ఉచితంగా పంపబడును.

3) క్లాసిక్ సూపర్ - 180 రోజులు రు. 2850/- లు చెల్లించిన మీ అబ్బాయి/అమ్మాయి వివరములతో ఫోటో నెట్‌లో పెడుతు + ఉచితంగా 6 నెలల పాటు యజ్ఞోపవీతం మాస పత్రికలో ఫోటోతో ప్రచురించబడును. +6 నెలలు యజ్ఞోపవీతం పత్రిక ఉచితంగా పంపబడును.

ఈ సైకం SBI అకౌంట్ నెం. 30186257961 సిండికేట్ బ్యాంక్ అకౌంట్ నెం. 36673070001720 కు

జమలో yagnopaveetham@gmail.com కు ఫోటో + వివరములు పంపగలరు.

వివరాలు + ఫోటో కొరియర్ / పోస్ట్ పంపదలచిన వారు సైకం యజ్ఞోపవీతం

పేరుతో డి.డి ని యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523316,

ప్రకాశంజిల్లా చిరునామాకు పంపవచ్చును.

Edited, Printed, Published & Owned by: Druganti Mallik, 5/51 Sivalayam Street, Markapur-523316, Prakasam Dt. Cell: 9440450960
Printed at: Sai sannidhi offset, 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325. Editor: DRUGANTI MALLIK